
# యుడైస్ ప్రొఫైల్‌ను తక్షణమే అప్డేట్ చేయాలి

**జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ**



8వ పేజీలో...

నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 14, ఫిబ్రవరి 2025 | 16 పేజీలు



# కొత్త.. మురిపెం

## రాయితీ బియ్యం రాకపోయే

-మరింత ఆలస్యమే ..
-ప్రోసిడింగ్‌లకే పరిమితం
-ఆందోళనలో లబ్ధిదారులు
-స్పష్టత ఇవ్వని క్షేత్రస్థాయి అధికారులు



**భువనగిరి, ప్రభాతవార్త :** రేషన్‌కార్డులు వచ్చాయని, కొత్త మురిపెంలో ఉన్న లబ్ధిదారులకు ప్రోసీడింగ్‌లకే పరిమితం అయ్యారు. దశాబ్ధకాలంగా కొత్త రేషన్‌కార్డులు అందక చెప్పులు అరిగేలా తిరుగుతున్న లబ్దిదారులకు ఇటీవల ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాలుగు పథకాల అమలులో భాగంగా గ్రామసభలు నిర్వహించి పైలెట్ గ్రామాలుగా గ్రామపంచాయతీలను గుర్తించింది. ఈ నెల 26న ప్రతిష్టాత్మకంగా పైలెట్ గ్రామాలుగా గుర్తించిన గ్రామాల్లో ఎంపిక చేసిన లబ్ధిదారులకు రేషన్‌కార్డుల మంజూరి ఉత్తర్వుల ప్రతులను చేతిలో పెట్టారు. 17 రోజులు గడిచిపోతున్నా రేషన్‌కార్డులు అందకపోవడం ఒక ఎత్తు అయితే ఫిబ్రవరి నెల ప్రారంభం అయ్యి 15 రోజులు కావస్తున్నా.. రేషన్ డీలర్‌లకు కొత్త రేషన్‌కార్డు లబ్ధిదారుల బియ్యం కోటా రేషన్‌షాపులకు చేరడం లేదు. ప్రభుత్వం ఇటీవల ఇంటింటి సర్వే నిర్వహించి యాదాద్రి భువనగిరి జిల్లాలో 16,474 కుటుంబాలకు రేషన్‌కార్డు లేనట్లు గుర్తించారు. ఇందులో మండలాల పరిధిలో 13,678 కుటుంబాలు ఉండగా... ఆరు మున్సిపాలిటీల పరిధిలో 2796 కుటుంబాలకు రేషన్‌కార్డు లేనట్లు అధికారులు గుర్తించినట్లు గణాంకాలు

2 లో..



# చట్టబద్ధత కల్పించాకే.. ఎన్నికలు

2 లో..

- ఈనెల 16 నుంచి 28 వరకు మరోసారి సర్వే
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు నిర్ణయం
- బడ్జెట్ సమావేశాల్లో ఆమోదించనున్న బిల్లు
- స్థానిక సంస్థల ఎన్నికలు మరింత జాప్యం
- ఒక్కసారిగా చల్లబడ్డ పొలిటికల్ హీట్

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

ఈనెల 15న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ జారీ చేస్తారని ఇక ఎన్నికలకు సిద్ధం కావాలని వివిధ పార్టీల శ్రేణులు సమయతమవుతున్న తరుణంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఒక్కసారిగా పొలిటికల్ హీట్ చల్లబడింది. కొద్దిరోజులుగా వివిధ పార్టీల నాయకులు గ్రౌండ్ వర్క్ చేసుకుంటున్నారు. రిజర్వేషన్లు ఖరారు కాగానే స్థానిక సమరం లోకి దూకాలని సత్తా చాటాలని వ్యూహాత్మకంగా వ్యవ హరిస్తూ వచ్చారు. అన్ని రకాలు గా స్థానిక సమరానికి సిద్ధమ వుతున్న వివిధ పార్టీల నాయ కులకు ప్రభుత్వ తీసుకున్న నిర్ణయం ఉత్కంఠతకు ఫుల్ స్టాప్ పెట్టింది. ఓటర్ల జాబితాల, పోలి ంగ్ కేం ద్రాల వివరాలను ప్రకటిం చారు.

# బీఆర్ఎస్ పోరాట ఫలితంగానే..

# బీసీల చట్టబద్ధతకు అడుగులు

**ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

భువనగిరి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

బిఆర్ఎస్ పోరాటం ఫలితమే బీసీలకు చట్టసభల్లో చట్టబద్ధతకు అడుగులు పడుతున్నాయని బిఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు .గురువారం ఆమె భువనగిరిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన పథకాల పేర్లు మారుస్తూ కాంగ్రెస్ కాలయాపన చేస్తుందే తప్ప ఏ ఒక్క పేదవారి గోస పట్టించుకోవడంలేదని ఆమె విమర్శించారు . వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ముగ్గురు పిల్లల ఉంటే పోటీ చేయరాదనే నిబంధనలను ఎత్తివేయాలని



2వ పేజీలో..

# ఎన్నికల నియమావళి పాటించాలి

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్గొండ ప్రతినిధి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 13

ఎమ్మెల్సీ అభ్యర్థులు ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. నామినేషన్ ల ఉపసంహరణ అనంతరం గురువారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు, వారి ఏజెంట్లతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని





2వ పేజీలో..

# కొత్త మురిపెం...

(మొదటి పేజీ తరువాయి..)

వెల్లడిస్తున్నారు. ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో 278, భువనగిరిలో 847, యాదగిరి గుట్టలో 285, పోచంపల్లిలో 250, చౌటుప్ప ల్‌లో 732, మోత్కూరు మున్సిపాలిటీల్లో 404 కుటుంబాలకు రేషన్‌కార్డులు లేనట్లు ఇంటింటి సర్వేలో వెల్లడైంది. ఇదిలా ఉండగా ... ఈ నెల 26న పైలెట్ గ్రామాలుగా 17 గ్రామ పంచాయతీలను గుర్తించి 910 మంది లబ్ధిదా రులకు మంజూరు ప్రోసీడింగ్‌లను అందజేశారు. ఇందులో భాగంగా గుండాల మండలంలో 36,తుర్కపల్లి మండలంలో 25, ఆలేరు మండలంలో 73, అడ్డగూడూరు మండలంలో 103, ఆత్మకూరు మండలంలో 32, రాజాపేట మండలంలో 91, బీబీ నగర్ మండలంలో 32, మోటకొండూర్ మండలంలో 38, చౌటుప్పల్ మండలంలో 33 చొప్పున రేషన్‌కార్డులు మంజూరైనట్లు ఉత్తర్వులు ఇచ్చినా నేటికి ఏ ఒక్క లబ్ధిదారుడికి రేషన్‌బియ్యం పంపిణీ చేయడానికి సదరు రేషన్‌షాపులకు రేషన్‌బియ్యాన్ని పంపిణీ చేయలేకపోయారు. కొత్తరేషన్‌కార్డులు మంజూరు అయ్యాయని, ప్రోసీడింగ్‌లు అందుకున్న లబ్ధిదారులు గంపెడాశాలతో రేషన్‌షాపులోకి వెళితే తీవ్ర నిరాశ ఎదురైంది. వాస్తవంగా ప్రభుత్వం ఆరు గ్యారెంటీ స్కీమ్‌ల అమలులో భాగంగా గత 21 నుంచి 24 వరకు గ్రామసభలు నిర్వహించి నాలుగు పథకాలు అమలులో బాగంగా ధరరనఇందులో ఒకటైన రేషన్‌కార్డు మంజూరులో వచ్చిన ధరఖాస్తులన్నింటిలో కేవలం పైలెట్ గ్రామాలుగా ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో గుర్తించిన 73 గ్రామాల్లోని లబ్ధిదారులకు మాత్రమ రేషన్‌కార్డుల మంజూర్వులను అందించి చేతులు దులుపుకున్నరు తప్పా సదరు లబ్ధిదారులకు రేషన్‌బియ్యాన్ని అందించలేకపోతుండడం పట్ల సర్వాత్రి విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే పాత రేషన్‌కార్డుల్లో తమ పేర్లను చేర్చాలంటూ 35,683 ధరఖాస్తులు చేసుకున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే సంక్షేమ ఫలాలను, నిరుపేదల దరికి చేర్చి ప్రభుత్వానికి నివేదిస్తే క్షేత్రస్థాయిలో ఇటువంటి సమస్యలు తతెత్తవని క్షేత్రస్థాయినిలోని అదికారులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

# చట్టబద్ధత కల్పించాకే ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి..)

ఎన్నికల సిబ్బందిని నియమించి శిక్షణ కూడా ఇచ్చారు. ఇక ఎన్నికలు జరగటం ఖాయం అనుకున్న తరుణంలో మరో విడత కుల గణన సర్వే నిర్వహణకు సర్కారు నిర్ణయించడం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కు చట్టబద్ధత కల్పిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు ప్రకటించడంతో ఒక్కసారిగా ఎన్నికల వాతావరణం చల్లబడింది. మరో విడత రాష్ట్రంలో కుల గణన సర్వే ఈనెల 16 నుంచి 28 వరకు చేయనున్నారు. సర్వేలో పాల్గొనని వారు జరగనున్న సర్వేలో పూర్తి సమాచారాన్ని అందజేయాల్సి ఉంటుంది. అంతేకాకుండా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు గాను చట్టబద్ధత చేయాలని ప్రభుత్వం భావించటంతో స్థానిక సమరానికి బ్రేక్ పడింది. జరగబోయే బడ్జెట్ సమావేశాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింప చేసేందుకు ప్రభుత్వము చర్యలు తీసుకుంటుంది. ఆ తర్వాత పార్లమెంటులో బిల్లు ఆమోదం కావాల్సి ఉంది. ఈ క్రమంలో కొంత సమయం పట్టే అవకాశం ఉండడంతో స్థానిక ఎన్నికలు మే లేదా జూన్ మాసాల్లో జరగవచ్చని భావిస్తున్నారు. ఎన్నికల ముందు బీసీలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీని నిలుపుకునేందుకే రిజర్వేషన్లు అమలు చేస్తూ చట్టబద్ధత కల్పించేందుకు కృషి చేస్తుంది. గత పాలకులు బీసీలను మోసం చేసిన నేపథ్యంలో కాంగ్రెస్ మాత్రం బీసీలకు ఇచ్చిన హామీని నిలుపుకునేందుకు సర్వశక్తుల ప్రయత్నం చేస్తుంది. రాష్ట్ర జనాభాలో 56.33 బీసీలు ఉన్న నేపథ్యంలో వారిని విస్మరించవద్దని ప్రభుత్వము భావిస్తుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల ప్రభావము ఉంటుంది అనేది చెప్పక తప్పదు. ఈ క్రమంలోనే బీసీల రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించి స్థానిక సమరంలోకి దూకుదామని కాంగ్రెస్ ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ముందుకెళ్తుంది. 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థలకే పరిమితం చేయకుండా విద్య ఉద్యోగ పరంగా కూడా రిజర్వేషన్లు అమలు చేసేలా చట్టబద్ధత కల్పించేలా కాంగ్రెస్ ప్రయత్నిస్తుంది. ఈ మేరకు కేంద్రంపై ఒత్తిడి తేనుంది. రిజర్వేషన్ల చట్టబద్ధతకు అసెంబ్లీలో బిల్లును ఆమోదించి తమిళనాడు రాష్ట్ర తరహాలో తొమ్మిదో షెడ్యూల్లో ఈ అంశాన్ని పొందుపరచాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులతో ఏర్పాటుచేసిన సమావేశంలో జరిగిన చర్చల అనంతరము అభిప్రాయాలను సేకరించిన తర్వాతే బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని నిర్ణయించారు. ఓబీసీల కలను కూడా నిజం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వము కృషి చేస్తుంది. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడంలో జాప్యం జరుగుతుండడంతో కేంద్రం నుంచి గ్రామపంచాయతీలకు రావలసిన నిధులు ఆగిపోయాయి. ఎన్నికల నిర్వహణలో ఆలస్యం అవుతున్న కొద్దీ మరింత భారం పడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం భారం పడిన పర్వాలేదు కానీ బీసీలకు ఇచ్చిన మాట నిలుపుకునేందుకు చర్యలు తీసుకుంటుంది. సమగ్ర ఇంటింటి కుల గణన సర్వే మరోసారి చేపట్టేందుకు ప్రభుత్వం నిర్ణయించడంతో బీసీ నాయకులు స్వాగతిస్తున్నారు. ప్రభుత్వము బీసీల పక్షాన ఉండటము హర్షించదగ్గ విషయం అంటున్నారు. ఈనెల 16 నుంచి 28 వరకు మరోసారి జరిగే కులగనన సర్వే మూడు పద్ధతుల్లో వివరాలను నమోదు చేయనున్నారు. టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి నమోదు చేసుకోవచ్చు. మండల కార్యాలయాల్లో ప్రజా పాలన అధికారుల వద్ద ఆన్లైన్లో కుటుంబ వివరాల నమోదుకు అవకాశం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి చెప్తే అధికారులు ఇళ్లకు వెళ్లి వివరాలు నమోదు చేస్తారు. వివరాలు ఇవ్వని వారికి మరో విడత కుల గణన సర్వే ఎంతగానో ఉపయోగపడుతుంది. కాగా డెడికేటెడ్ కమిషన్ సైతం నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. నివేదిక ఆధారంగా ప్రభుత్వము రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకొని ఎన్నికల సంఘానికి నివేదిక ఇవ్వాలి. ఈ నేపథ్యంలో బీసీలకు 42 రిజర్వేషన్లు కల్పించి చట్టబద్ధత ఇచ్చేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఎన్నికల నిర్వహణకు ఆలస్యం కానుంది. ప్రస్తుతము పరిస్థితులను గమనిస్తే వార్షిక పరీక్షల సీజన్ నడుస్తుంది. ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతున్నాయి. మార్చి 5 నుండి ఇంటర్ థియరీ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. మరోవైపు పదవ తరగతి ఇంటర్నల్ మార్కుల వెరిఫికేషన్ జరుగుతుంది. మార్చి 21 నుండి 10వ తరగతి వార్షిక పరీక్షలు జరగనున్నాయి. పరీక్షలు పూర్తయ్యేసరికి ఏప్రిల్ మొదటి వారం అవుతుంది. ఆ తర్వాత మిగిలిన తరగతుల విద్యార్థులకు వార్షిక పరీక్షలు జరుగుతాయి. ఉపాధ్యాయులంతా పరీక్షల నిర్వహణలో బిజీగా ఉంటారు. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించటము కొంతమేరకు ఇబ్బందిగానే ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. మే జూన్ మాసాల్లో ఎన్నికలు నిర్వహించడమే సమంజసమని అంటున్నారు. ఇక కొత్త పాలకవర్గాలు కొలువుతీరేవరకు ప్రత్యేక అధికారుల పాలనే కొనసాగుతుంది.



# అభ్యర్థులు ఎన్నికల నియమావళి పాటించాలి

(మొదటి పేజీ తరువాయి..)

సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఎన్నికలలో పోటీలో ఉన్న అభ్యర్థులు పాఠశాల సమయాలలో ప్రచారం చేయడం నిషిద్ధమని, అనుమతుల కోసం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గం పరిధిలో ఉండే ఆయా జిల్లా ఎన్నికల అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో అనుమతులు తీసుకోవచ్చని తెలిపారు. మొత్తం నియోజకవర్గానికి సంబంధించిన అనుమతులను నల్గొండ ఆర్ ఓ ద్వారా తీసుకోవచ్చని చెప్పారు. ముఖ్యంగా వాహనాలు, ర్యాలీలకు సంబంధించిన అనుమతులు ఆయా జిల్లాలలో తీసుకోవచ్చని తెలిపారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పోలింగ్ ఏజెంట్ల నియామకం, కౌంటింగ్ ఏజెంట్ల వివరాలు వెంటనే సమర్పించాలని, గుర్తింపు కార్డులకు ఫోటోలను వెంటనే ఇవ్వాలని అన్నారు. ఈ నెల 10న ప్రచురించిన ఓటరూ జాబితా ప్రకారం ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల వివరాలను ఆమె అభ్యర్థులకు తెలియజేస్తూ 25797 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు . నల్గొండ సమీపంలోని ఆర్జాల భావి వద్ద ఉన్న గోదాంలో స్ట్రాంగ్ రూమ్ తో పాటు ,ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని అక్కడే ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా గట్టి బందోబస్తును ఏర్పాటు చేయడం జరుగుతుందని, అభ్యర్థులు ర్యాలీలు, సమావేశాలకు తప్పనిసరిగా ముందస్తు అనుమతి తీసుకోవాలని, అలాగే కాన్వాసింగ్ వెహికల్స్ కు సైతం ముందే అనుమతి తీసుకోవాలని చెప్పారు. ఎన్నికల ఏజెంట్లను నియామకంలో ఎలాంటి నేరచరిత లేని వారిని ఎంపిక చేయాలని అన్నారు. అభ్యర్థుల వద్ద ఎలాంటి లైసెన్స్ ఆయుధాలు ఉన్న ముందే డిపాజిట్ చేయాలని, ఎన్నికల నిబంధనల ప్రకారం ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు లౌడ్ స్పీకర్ల కు అనుమతి ఉంటుందని ,కౌంటింగ్ సందర్భంగా మూడంచల భద్రత ఉంటుందని, సీసీటీవీ కెమెరాల నిఘాలో భద్రతను పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. అదనపు కలెక్టర్ జే .శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ప్రజాప్రతినిధ్య చట్టం 127 ప్రకారం ప్రచురించే కరపత్రాలు, వాటి నియమ నిబంధనలు ,అలాగే మీడియా సర్టిఫికేషన్ కమిటీ ద్వారా తీసుకునే అనుమతులపై వివరించారు. ప్రతి అభ్యర్థి ఎన్నికల నియమాలని తూ.చా తప్పకుండా పాటించాలని, లేనట్లయితే ఎన్నికల నియమావళిని ఉల్లంఘన కింద చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా 25 టేబుళ్ల ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రతి అభ్యర్థి ఒక ఏజెంట్ ను ఒక టేబుల్ కు నియమించుకోవచ్చని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు, వారి ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పోరాట ఫలితమే బీసీలకు చట్టబద్ధతకు అడుగులు

(మొదటి పేజీ తరువాయి..)

ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పాఠశాలలో నెలకొన్న సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాల నే లక్ష్యంతో మన ఊరి మనబడి పథకానికి శ్రీకారం చుట్టి లక్షలాది రూపాయలను మంజూరు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం పథకాల పేరు మారుస్తూ అమ్మ ఆదర్శ పాఠశాలలని నామకరణం చేసిందే తప్ప నిధులు మంజూరు చేయడం లేదని ఆమె ఆరోపించారు .కెసిఆర్ సేద్యానికి ముందే పెట్టుబడి సాయం నిమిత్తం రైతుబంధు నిధులను రైతుల ఖాతాల్లో జమ చేస్తే వ్యవసాయ రైతాంగం పై మొసలి కన్నీరు కార్చే కాంగ్రెస్ పంటలు పొట్ట దశకు వచ్చిన రైతు భరోసానిధులను విడుదల చేయకపోవడం దురదృష్టకరమన్నారు. సాగునీరు లేక ఎడారిగా మారిన ఉమ్మడి నల్లగొండ జిల్లాను సశ్యశ్యామలం చేయాలనే మహోన్నత లక్ష్యంతో కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టుకు



రూపకల్పన చేశారని, నేడు సాగునీరు లేక పచ్చని పంట పొలాలు బీడు భూములుగా మారుతున్నాయని ఆమె ఆరోపించారు .14 నెలలు గడిచిపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇస్తానన్న 2500 ఇవ్వకపో వడం కాకుండా కనీసం భర్తలు చనిపోయిన ఏ ఒక్క మహిళకు వితంతు పెన్షన్ మంజూ రు చేయకపోవడం, పాఠశాల విద్యార్థు లకు స్కూటీలు పంపిణీ చేస్తామన్న ఇచ్చిన హామీని నెరవేర్చకుండా దాటవేస్తుందని ఆమె విమర్శించారు. కుల గణనలో తేలిన బీసీ లెక్కల గణాం కాల మేరకు 46 శాతం రాజకీయ రిజర్వేషన్ కల్పిం చడంతోపాటు విద్య, ఉద్యోగ రంగాల్లో కచ్చితంగా 42 శాతంరిజర్వేషన్లు అమలు చేసి తీరాల్సిందేనని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి,బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు క్యామ మల్లేశం, నాయకులు సుబ్బారు మల్లయ్య, రేకల శ్రీనివాస్, తోటకూరి అనురాధ, బీరయ్య, మహమ్మద్ బబ్లు, మహేందర్ పాల్గొన్నారు.

# స్వామివారి తిరు కళ్యాణం మహోత్సవంలో పాల్గొన్న బుసిరెడ్డి పాండురంగారెడ్డి

*హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 13:*

అనుముల మండలం మారేపల్లి గ్రామంలోని శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి తిరు కళ్యాణ మహోత్సవంలో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు పాండురంగారెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా వజ్ర తేజ రైస్ మిల్ చైర్మన్ చిట్టిపోలు యాదగిరి కుమారుడు హేమంత్ అనూహ్యల వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి, తెలంగాణ అసోసియేషన్ హైకోర్టు అడ్వకేట్ హారూన్ అంజాద్, మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి, అనుముల యాదయ్య, గడిదె శ్రీను, మెండె ఏడుకొండలు, గందు యాదయ్య, గండికోట సతీష్, కోట్ల ఉపేందర్, అనుముల రాధమ్మ,గందు వెంకటేశం, మిట్టపల్లి శ్రీనివాస్ , తిక్కన పోయిన వెంకన్న యాదవ్, సైదయ్య, రమేష్



చారి, నాగార్జున రెడ్డి, సురేష్ , నేనావత్ భీమ్లా నాయక్, రామగిరి మల్లేష్, గండికోట చిన్న వెంకులు, షేక్ ముస్తాఫ, అబ్దుల్ కరీం, నితిన్, కున్ రెడ్డి సంతోష్ రెడ్డి, మారేపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూ వరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యేలు

*హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 13:*

హాలియా పట్టణం, వజ్రతేజ రైస్ మిల్ ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ చిట్టిపోలు యాదగిరి కుమారుడు హేమంత్ అనూహ్య వివాహ వేడుక మహోత్సవంలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి గురువారం పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఆయన వెంట ఎమ్మెల్సీ కోటి రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు నోముల భగత్ కుమార్, నల్లమోతు భాస్కర్ రావు, కంచర్ల భూపాల్ రెడ్డి, గాదరి కిషోర్ కుమార్, రాష్ట్ర మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవెల్లి విజేందర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఒంటెద్దు నర్సింహా రెడ్డి, రెగట్టే మల్లికార్జున్, సాదం సంపత్ కుమార్, జిల్లా నాయకులు మందడి సైదిరెడ్డి, పిడిగం నాగయ్య, కామెర్ల



జానయ్య, నల్గొండ సుధాకర్, వడ్డే సతీష్ రెడ్డి, సురబి రాంబాబు, చాపల సైదులు, మురళి, పొదిల్ల శ్రీను, పామోజు వెంకటా చారి, కారంపూడి రాజు, బొమ్మి శెట్టి ఆంజనేయులు తదితర ముఖ్య నాయకులు ఉన్నారు.

# నిడమనూరు మోడల్ స్కూల్ విద్యార్థులు మెరిట్ స్కాలర్షిప్ లో ఎంపిక

*నిడమనూరు ప్రభాతవార్త ఫిబ్రవరి13*



మండల కేంద్రంలోని నిడమనూరు మోడల్ స్కూల్ ఆదర్శ పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థులుఎన్ ఎమ్ ఎమ్ ఎస్(నేషనల్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ ) ప్రతిభా పరీక్షలో తమ ప్రతిభను కనబరచిన విద్యార్థులు అల్లేటి దీక్షిత, ఆడోజ కమల్, రావెళ్ల రేవంత్ చౌదరి, గంగుల శ్రీనాథ్ నలుగురు విద్యార్థులు మెరిట్ స్కాలర్షిప్ లో ఎంపికయ్యారని ప్రిన్సిపల్ బూరుగు నిర్మల తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులని, విద్యార్థులను అభినందించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయు ని ఉపాధ్యాయుల కృషి ఉందని, విద్యార్థులు పట్టుదలతో సాధించారని కొనియాడారు. ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించడం జరిగింది. తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేసినట్టు ప్రిన్సిపల్ తెలిపారు.


# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**నిడమనూరు ప్రభాతవార్త ఫిబ్రవరి 13** నిడమనూరు మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు స్వపరి పాలన దినోత్సవం గురువారం నిర్వహించారు, తమ తమ పాత్రలను పాత్రలను ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులుగా వివిధ పాత్రలు పోషించిన ప్రతిభ కనబరిచిన వారికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి లావూరి వెంకన్న బహు మతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం చంద్రకళ, కాంప్లెక్స్ హెచ్ఎం, గౌతమ్, టీ ఝాన్సీ, కే శ్రీను కుమార్, పూర్ణిమ కే స్వాతి, ఏ స్వాతి విద్యార్థి నీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన : సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి

*పెద్ద ఆడిశర్లపల్లి, 13 పిబ్రవరి ప్రభాతవార్త:*



పీఏ పల్లి మండల కేంద్రానికి చెందిన బోల్లిగోర్ల అంజయ్య ఇందిరమ్మ వెంకటమ్మ కుమారుడు బొల్లి గొర్ల అనిల్ యాదవ్ వివాహ మహోత్సవ వేడుకలో నల్లగొండ సూర్య హాస్పిటల్ ఎండి డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి పాల్గొని నూతనవదు వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గణపురం శంకర్, బొల్లి గోర్ల కొండల్, వంగాల శ్రీనివాస్ రెడ్డి, బోల్లి గొర్ల కోటేష్, పిల్లి కృష్ణయ్య, బొల్లి గొర్ల శీను, ధర్మపురం మల్లేష్, చంద్రశేఖర్, కాంసెట్టి నాగేష్, కాంసెట్టి లింగయ్య,హరి తదితరులు పాల్గొన్నారు.

# గుండాల గోవిందు దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే



**పెద్ద అడిశర్లపల్లి, 13 పిబ్రవరి ప్రభాతవార్త:** పిఏ పల్లి మండల పరిధిలోని యాల్లపురం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ గుండాల గోవిందు గత కొన్ని రోజుల క్రితం మరణించగా నేడు దశదినకర్మ దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ గుండాల గోవిందు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు,ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు ఎల్లయ్య యాదవ్, యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు ముచ్చర్ల ఏడుకొండల్ యాదవ్,మాజి ఎంపీటీసీ నారాయణ నాయక్, గ్రామ నాయకులు శంకర్, వాగ్య,కొండల్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికుడు మృతి

*అనంతగిరి ఫిబ్రవరి 13 ప్రభాత వార్త:*



తాటిచెట్టు పై నుండి పడి గీత కార్మికుడు మృతి చెందిన సంఘటన మండలంలోని ఖానాపురం గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం పోలంపల్లి వీరయ్య (73) అనే గీత కార్మికుడు తన వృత్తిలో భాగంగా గురువారం ఉదయం కల్లు తీయడానికి చెట్టు ఎక్కిన క్రమంలో ప్రమాదవశాత్తు చెట్టు పై నుండి కిందపడి అక్కడికి అక్కడే మృతి చెందాడు.మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉండగా వారు సైతం వివిధ కారణాలతో చనిపోవడం బాధాకరం.సమాచారం అందుకున్న అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్ ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోదాడ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా కౌడిన్య గౌడ సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు కేఎల్ఎన్ ప్రసాద్, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మృతుడు పోలంపల్లి వీరయ్య మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహకారంతో వీరయ్య కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకునేలా కృషి చేస్తామని అన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇరువురి పరిస్థితి విషమం

...మెరుగైన చికిత్స నిమిత్తం హైద్రాబాద్ తరలింపు

**మర్రిగూడ,13ఫిబ్రవరి,ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో ఇరువురి పరిస్థితి విషమంగా ఉండటంతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రినుంచి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం హైద్రాబాద్ తరలించారు. పోలీసులు, గ్రామస్తులు, క్షతగాత్రుల కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం... మండలం లోని రామిరెడ్డిపల్లి శివారులో జరిగిన ప్రమాద సంఘటనలో వట్టిపల్లి గ్రామానికి చెందిన ఎడ్ల ప్రశాంత్,సాలగళ్ల ఇమ్మానియేల్ బైక్‌పై రోడ్డు దాటుతుండగా, గట్టుప్పల్ సంబందిత కూరగాయలతో అమిత వేగంతో వస్తున్న మినీ వ్యాన్ ప్రమాదవశాత్తు బైక్‌ను ఢీ కొట్టింది.దీంతో ఇరువురికి తీవ్రగాయాలై రక్తస్రావం కావడంతో వెంటనే స్థానికులు చికిత్స నిమిత్తం మర్రిగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అక్కడి డాక్టర్లు,సిబ్బంది ప్రథమ చికిత్స అందించారు.పరిస్థితి విషమంగా ఉండటంతో అనంతరం క్షతగాత్రులను మెరుగైన చికిత్స నిమిత్తం హైద్రాబాద్‌కు తరలించారు.ప్రమాదానికి కారణమైన వ్యాన్ డ్రైవర్ గుర్రం జంగయ్యను పోలీసులు అదుపులోకి తీసుకొని వివరాలు సేకరించారు.మర్రిగూడ ఎస్ఐ ఎం.కృష్ణారెడ్డి సమక్షంలో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.ఈ ప్రమాదంలో భాగంగా అమితవేగంతో బైకును ఢీకొన్న మినీ వ్యాన్‌కూడా పల్టాయించడం విశేషం.రోడ్డు ప్రమాదంలో ఇలాంటి సంఘటనలు మర్రిగూడ మండల పరిధిలో జరుగు తున్నప్పటికీ అధికారులు చట్టపరంగా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోక పోవడం గమనార్హం.



# ఆటో డ్రైవర్‌కు జైలు శిక్ష

*మర్రిగూడ,13ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

2021, నవంబర్ నెలలో వట్టిపల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ మల్గిరెడ్డి వెంకట్‌రెడ్డి మద్యంమత్తులో డ్రైవింగ్ చేస్తూ ,అదే గ్రామానికి చెందిన మామిడి శంకరయ్య అనే వ్యక్తి మృతికికారణమైన ఘటనలో సదరు ఆటో డ్రైవర్ నేరం ఋజువుకావడంతో కోర్టు అతనికి 8 సంవత్సరాల జైలు శిక్ష,5వేల రూపాయల విధించడం జరిగిందని పోలీసులు తెలిపారు.


# బడి బయట పిల్లల గుర్తింపు

*నడిగూడెం, ఫిబ్రవరి 13, (ప్రభాతవార్త):*

జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ మధ్యలో చదువు మానేసిన పిల్లల గుర్తింపు కార్యక్రమం ముగిసింది. పలు కారణాలతో మధ్యలోనే చదువు మానేయడంతో సర్వే చేపట్టి గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పిస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో 228 మందిని బడి బయట పిల్లలను అధికారులు గుర్తించారు. జిల్లాలో జనవరి 12 నుంచి 31 వరకు సీఆర్పీలు గ్రామాల్లో సర్వే చేపట్టి బడి బయట పిల్లలను గుర్తించారు. వివరాలను ప్రత్యేక యాప్ లో నమోదు చేస్తున్నారు. వీరందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే కార్యక్రమం జరుగుతుంది. హోటల్లో, షాపుల్లో, ఇటుక బట్టీలలో పలు రకాల పనులు చేస్తూ ఉన్న పిల్లలను పాఠశాలల్లో చేర్పించి పుస్తకాలు విద్యకు సంబంధించి సామాగ్రిని అందజేస్తున్నారు. సి ఆర్ పి లు పిల్లలగృహాలకువెళ్లి బడేడు పిల్లలను గుర్తించి పాఠశాలలకు రప్పిస్తున్నారు. 6 నుంచి 14 సంవత్సరాలు 15 నుంచి 19 సంవత్సరాల వయసు ఉన్న వారి వివరాలను ఆరా తీశారు. కుటుంబార్థిక పరిస్థితులు అనుకూలంగా లేక పోవడం తల్లిదండ్రులు వ్యవసాయ పనులకు ప్రాధాన్యత ఇవ్వటము తదితర కారణాలు తో పిల్లలు మధ్యలోనే బడి మానివేశారు. జిల్లాలో ఇటుక బట్టీలలో పనిచేస్తున్న 41 మంది బడి ఈడు పిల్లలను గుర్తించారు. వీరిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి అవసరమైన పుస్తకాలు పలకలు తదితర సామాగ్రిని సమకూరుస్తున్నారు. విద్యాశాఖ చట్టం ప్రకారం బడి ఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలి. పేదరికంతో ఎంతోమంది విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారు. వీరందరినీ గుర్తించి పాఠశాలలకు రప్పిస్తున్నారు. అనాథ పిల్లలను కస్తూరిబా, గురుకుల పాఠశాలల్లో చేర్పిస్తున్నారు. జిల్లాలో 23 మండలాలలో 77 మంది సిఆర్పిలు సర్వే చేపట్టి బడి బయట పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పిస్తున్నారు.

# ఘనంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం

*మునగాల ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త*



మండల పరిధిలోని బరాఖతు గూడెం వెంకటేశ్వర స్వామి కళ్యాణం మంగళ వారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కందాల శ్రీనివాస్ చార్యులు వేదమంత్ర పండితోచరణ మధ్య కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. స్వామివారి కళ్యాణి తిలకించేందుకు భక్తజనం అశేష సంఖ్యలో హాజరయ్యారు. ఉత్తర ద్వారదర్శనమైన వెంకటేశ్వర ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. సూర్యాపేట ఖమ్మం నల్గొండ తదితర జిల్లాల నుండి భక్తులు హాజరయ్యారు. అనంతరం నాటిక పలు సాంస్కృతి కార్యక్రమాలు చేపట్టారు. ట్రాఫిక్ ఎలాంటి యంత్రం కలగకుండా సిఐ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై ప్రవీణ్ కుమార్ బందోబస్తు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పోలిశెట్టి శ్రీనివాస్ గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం

*మునగాల ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త*



మండల పరిధిలోని ముకుందా పురం లోని ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో కోదాడ మండలం కాపుగల్లు గ్రామానికి చెందిన నల్లూరి లక్ష్మయ్య మూడవ వర్ధంతి.సందర్భంగా ప్రధాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారి కుమారు నల్లూరి .రవి మాట్లాడుతూ వర్ధంతి లో భాగంగా ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు .ఆడంబరాలకు పోయి అనవసరమైన ఖర్చులు పెట్టే బదులు ఇలా నిరాధారణకు గురైన వారికి ఇలాంటి వర్ధంతులు పుట్టినరోజులు వివాహ వార్షికోత్సవ లు ఇలాంటి ఆశ్రమంలో ఉన్న వృద్ధుల మధ్య జరుపుకోవడం వల్ల మంచి ఆహారాన్ని మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు . ఈ కార్యక్రమంలో నల్లూరి రవి సునీత దంపతులు పిల్లలు గణేష్ నిఖిత పంగులూరి. రాధ. ప్రసాద్ ఆశ్ర మనిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి తదితరులు పాల్గొన్నారు

# ఓటర్ ముసాయిదా పై అఖిలపక్ష సమావేశం

*మునగాల ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త*



ఓటరు ముసాయిదా పై అఖిలపక్ష సమావేశం ఎంపీడీవో కార్యాలయం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రమేష్ దీన్ దయాలు మాట్లాడుతూ ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల నిర్వహణలో భాగంగా మండలంలోని అఖిలపక్ష నాయకులు ఓటర్ ముసాయిదా పై చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. ఓటర్ జాబితాలో ఎలాంటి తప్పిదాలు ఏర్పడడంతో అభ్యంత రాలు తమ దృష్టికి రాలేదని తెలిపారు. అధికారులకు రాజకీయ నాయకులు ఎన్నిక నిర్వహణలో సహకరించాలన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు కాసర్ల కోటేశ్వరావు బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు భద్రరాజు. కృష్ణ ప్రసాద్ సిపిఎం నాయకులు బట్టుపల్లి. స్వరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

# అన్న ప్రసాద వితరణ

*మునగాల ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త*



మునగాల మండల కేంద్రంలోని శ్రీ హరిహర సుత అయ్యప్పస్వామి దేవాలయ ప్రాంగణంలోని షిర్డీ సాయిబాబా మందిరంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు.గ్రామానికి చెందిన కుందురు. సీతారాములు సునీత కుటుంబ సభ్యులు అన్న ప్రసాద వితారణ సహ కరించినట్లు తెలిపారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం అన్నదాన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. భక్తులు ముందుగా పేర్లు నమోదు చేసి ప్రతి ఒక్కరు పాల్గొన వచ్చు అన్నారు. ఈ కార్యక్రమములో , దేవినేని రవికుమార్, తడకమల్ల శ్రీనివాస చారి,బాలాజీ పెనుగొండ చలపతి, కుందూరు వీరభద్రం, వెంకట నారాయణ, కోదాటి శ్రీను భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# చేస్తున్న వృత్తిలో నిపుణత, అంకిత భావంతో పనిచేయడం నేర్చుకోవాలి

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త** విద్యార్థులు భవిష్యత్తుల తాము నిర్వహించబోవు వృత్తిలో గానీ చేయబోవు ఉద్యోగంలో కానీ నిపుణతను పెంచుకోవడంతో పాటు అంకిత భావంతో పనిచేయడం నేర్చుకోవాలని మండలం లోని అమ్మనబోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.శేఖర్ రెడ్డి అన్నారు.గురువారం పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా, వివిధ స్థాయి అధికారులుగా మారి స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ప్రధానోపాధ్యాయులు గా ఎస్.కె.షాదుల్ల, కలెక్టర్ గా బి.సిరి, డిఈఓగా డి.పరిమళ,డిప్యూటీ కలెక్టరు గా హప్స, డిప్యూటీ డిఈఓగా శ్వేత,ఎంఆర్ఓగా కె.ప్రణవతి, ఎంపిడిఓ ఎం. లావణ్య,ఏపిపిసి చైర్‌పర్సన్ గా ఎస్.భవాని వ్యవహరించారు.విద్యార్థులు వారి వారి పదవులకు తగినట్లుగా చక్కని ప్రతిభను కనబరిచి అందరినీ ఆకట్టుకున్నారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఏ.శ్రీనివాస్,ఎన్.కావేరి,పి.అనురాధ,ఎన్.శ్రీదేవి,ఎస్.లక్ష్మారెడ్డి,బి.శారద,జి. సుజాత,ఎం.లక్ష్మమ్మ,జి.పారిజాత, డి.లింగయ్య,వై.విజయ కుమార్, నుస్రత్ సుల్తానా,ఎం.బాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




# కళ్యాణ మండపానికి విరాళం

*నడిగూడెం, ఫిబ్రవరి 13, (ప్రభాతవార్త):*

స్థానిక శ్రీ కోదండ రామస్వామి దేవాలయానికి అనుసంధానంగా నిర్మిస్తున్న కళ్యాణ మండప నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి విరాళం ప్రకటించారు. హనుమకొండ పట్టణానికి చెందిన గోవిందం వేణుమాధవ్, జ్యోతిర్మయి దంపతులు 10,116, రూపాయలు విరాళము గురువారం అందజేశారు.దాతలను ఆలయ కమిటీ అధ్యక్షులు వెంకటరత్నం కార్యదర్శి వెంకన్న కోశాధికారి వందనపు సూర్యప్రకాశరావు తెలిపారు. దాతలు ముందుకు వచ్చి కళ్యాణ మండప నిర్మాణానికి సహకరించాలని కోరారు.

# రూ. 10 వేలు ఆర్థిక సహాయం

*నడిగూడెం, ఫిబ్రవరి 13, (ప్రభాతవార్త):*

మండల కేంద్రమైన నడిగూడెంకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మామిడి వెంకటేశ్వర్లు(విక్రమ్) గురువారం మృతి చెందడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతాపం ప్రకటించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూత్కూరు వెంకటరెడ్డి 5000 రూపాయలు, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్ 5000 రూపాయలు ఆర్థిక సహాయం మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

# ఆంగ్ల బాషపై పట్టు సాధించాలి

: ఏం ఈ ఒ షరీఫ్.



**కోదాడ టౌన్ ఫిబ్రవరి 13 ప్రభాత వార్త.** విద్యార్థులు ఆంగ్ల భాషపై పట్టు సాధించటం ద్వారా మెరుగైన భవిషత్తును పొందవచ్చని ఏం ఈ ఒ సలీమ్ షరీఫ్ అన్నారు.స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వ హించిన భారత కోకిల సరోజినీ నాయడు జయంతి వేడుకలలో పాల్గొని ఆయన మాట్లాడారు. సాంకేతిక విప్లవంతో ఆంగ్ల భాష ప్రాధాన్యత పె రిగిందన్నారు. నేడు ఉపాధి, ఉద్యో గాకాశాలు ఆంగ్ల భాషపై పట్టు ఉన్నవారు సులభంగా సాధిస్తూ ఉన్నారన్నారు. అందుకే విద్యార్థులు ఆంగ్ల భాషలో సంబా శించటంతో పాటు కమ్యూనికేషన్ శిల్స్ సాదించాలన్నారు. భారత స్వతంత్ర పోరాటంలో బహు బాషా ప్రవీణ్యత ప్రదర్శించిన ఘనత సరోజినీ నాయుడుకు దక్కిందన్నారు. సరోజని నాయుడు జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇంగ్లీష్ డేగా ప్రకటించి నిర్వ హించటం అభినందనీ యమని అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్య క్రమంలో భాగంగా ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు వి. మీనాక్షిని సన్మా నించారు. ఈ కార్యక్రంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భార్యపై గొడ్డలితో దాడి చేసిన భర్త

*నార్కట్‌పల్లి,ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త*



కసాయి భర్త కట్నం కోసం భార్యపై గొడ్డలితో దాడి చేసి గాయపరిచిన ఘటన మండలంలో కలకలం రేపింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని షాపల్లి గ్రామానికి చెందిన భాషాపాక సైదులు తండ్రి బిక్షమయ్య అను అతను తన భార్య భాషపాక వరమ్మను అధిక కట్నం కావాలని వేధిస్తూ బుధవారం గొడ్డలి తో అమే తలపై చేతి పై దాడి చేశాడు.దాడి కారణంగా వరమ్మకు బలమైన గాయాలు కాగా గమనించిన స్థానికులు చికిత్స కొరకు ఆస్పత్రికి తరలించారు.బాధితురాలి తల్లి బాకరం రేణుక ఫిర్యాదు మేరకు నార్కట్‌పల్లి ఎస్ఐ డి.క్రాంతి కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రభుత్వం అమలు చేస్తున్న చేనేత పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

రామన్నపేట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

చేనేత వృత్తిదారులు కార్మికులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చేనేత పథకాలను సద్వినియోగం చేసుకోవాలని చేనేత జోలి శాఖ ఏడిఓ సాయికుమార్, కాటన్ చేనేత సహకార సంఘం అధ్యక్షులు జిల్లా వెంకటేష్ లు కోరారు. గురువారం స్థానిక టెర్రి కాటన్ చేనేత సహకార సంఘం లో చేనేత వృత్తిదారుల నుండి నేతన్న పొదుపు పథకం దరఖాస్తులు స్వీకరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేతన్నకు చేయూత గా త్రీఫ్ట్ పథకం ప్రారంభించారని అర్హులైన ప్రతి చేనేత అన్న దరఖాస్తు చేసుకోవాలని సూచించారు ఈ నెల 15 వరకు దరఖాస్తులు స్వీకరించి మరుసటి రోజు నుండి క్షేత్రస్థాయిలో మొగ్గల పరిశీలన చేయనున్నట్లు అర్హులైన వారిని గుర్తించి ఈ పథకాన్ని వర్తింపజేయన్నట్లు వారు తెలిపారు. కార్మికుల్లో పొదుపు అలవాటును ప్రోత్సహించడంతోపాటు వారికి సామాజిక భద్రత ఈ పథకం ద్వారా కల్పించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి డి ఈ శ్రవణ్ చేనేత సహకార సంఘం నాయకులు దొంత



నాగరాజు వృత్తిదారులు సంగిశెట్టి నారాయణ దొంత శ్రీరాములు అందే పాండరీ సత్తయ్య వనం భావన అంబర్షి ఈపూరి వెంకటేశం మిర్యాల జానకి రాముడు రవ్వ నర్సింహా సంగిశెట్టి బాబు రవ్వ చందు తదితరులు పాల్గొన్నారు

## కుష్టు వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

బీబీనగర్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:



కుష్టు వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కుష్టి వ్యాధి క్లినిక్, ట్రైనింగ్ సెంటర్ హైదరాబాద్ లెప్రసీ ఫిజియోథెరపీ పి. సుధాకర్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఆరోగ్య సిబ్బందికి కుష్టు వ్యాధి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టు వ్యాధి సోకిన వ్యక్తులను ముందుగా గుర్తించి చికిత్స నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్యారా మెడికల్ అధికారి అర్జున్ గౌడ్, ఏ. రమేష్ నాయక్, నోడల్ పర్సన్ ప్రభాకర్, వైద్యాధికారి ఎం, మోనిక రెడ్డి ఆరోగ్య సిబ్బంది ఆశా వర్కర్లు పాల్గొన్నారు

## స్కూల్ గేమ్స్ జిల్లా సెక్రటరీగా



## దశరథ రెడ్డి నియామకం

ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:

మండల కేంద్రానికి చెందిన కందడి దశరథ రెడ్డి ని యాదాద్రి భువనగిరి జిల్లా స్కూల్ గేమ్స్ (2025 27) సెక్రెటరీగా నియమించడం పట్ల గురువారం ఆత్మకూరు మండల క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భువనగిరి మండలం చందుపట్ల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్న కందడి దశరథ రెడ్డిని నియమిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న పీడీలు ,పిఈటిలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సాయినాథుని పల్లకీ సేవ ఉత్సవం

మేళ్లచెరువు ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

స్థానిక శ్రీషిర్డీ సాయిబాబా దేవాలయంలో గురువారం సందర్భంగా పల్లకీ సేవ ఉత్సవములు, అభిషేకములు, హారతులు, పల్లకీ సేవలు, దైవనామ స్మరణ భజన లు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్య క్రమాల్లో కొంకపాక శివవి ష్ణువం ధ్నశర్మ, శివధనుంజయశర్మ,సురేంద్రశర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ లింగ బసవేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు పగడ్బందీగా నిర్వహించాలి

బీబీనగర్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:



మండలంలోని పడమటిసోమారం శ్రీ లింగ బసవేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 22 నుంచి 24 వరకు నిర్వహిస్తున్న నేపథ్యంలో గురువారం ఆర్డీఓ కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గిరిజన భక్తులు వివిధ రాష్ట్రాల నుంచి దాదాపు లక్ష మంది హాజరు అవుతుండడంతో ఆర్డీఓ వివిధ శాఖలు అయినా పంచాయతీ రాజ్, పోలీసు శాఖ, రవాణా, విద్యుత్, ఆర్ అండ్ బి , మిషన్ భగీరథ, ఫైర్ స్టేషన్, వైద్య ఆరోగ్యశాఖ తదితర శాఖల అధికారులతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామస్తులు ఆలయ ఆవరణలో పలు సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లగా సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ సందిగారి బసవయ్య, ఆలయ ఈవో నరేందర్ రెడ్డి, తహసీల్దార్ శ్రీధర్, సిఐ ప్రభాకర్ రెడ్డి, యస్ఐ రమేష్, ఎక్సైజ్ ఎస్ఐ గణేష్, స్పెషల్ ఆఫీసర్ వెంకటేష్, ఎంపిఓ మాజిద్, ఉత్సవ కమిటీ సభ్యులు ఆలేటి బలరాం, ఆల్వా గోపాల్ రెడ్డి, నడికుడి వెంకటేశ్, శ్రీశైలం నాయకులు ఆల్వ రామకృష్ణారెడ్డి, ఆలేటి రామ్ కొండల్, ఆల్వ మోహన్ రెడ్డి, వీర రెడ్డి, జంగయ్య యాదవ్, కిషోర్ రెడ్డి, ఎండి ఉస్మాన్, ఆలయ పూజారులు పూణ్యాసింగ్, శేఖర్ పంతులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**- మాజీ ఎమ్మెల్యే, జిల్లా బిజెపి నాయకులు శానంపూడి సైదిరెడ్డి**

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ నియోజకవర్గంలో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే, జిల్లా బిజెపి నాయకులు శానంపూడి సైదిరెడ్డిఅన్నారు. గురువారం హుజూర్‌నగర్‌లోని ఆయన నివాస గృహంలో ఇటీవల నూతనంగా నియమించబడిన వివిధ మండలాల పార్టీ అధ్యక్షులను సన్మానించి అనంతరం ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీలో కష్టపడి పనిచేసిన నాయకులకు సముచిత ప్రాధాన్యత, పదవులు ఉంటాయని ఆయన అన్నారు. రాబోయే టీచర్స్ ఎమ్మెల్సీ,స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని సూచించారు.




## బీఆర్ఎస్ లోకి చేరికలు

బీబీనగర్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:



మండలంలోని చిన్నరావులపల్లి గ్రామానికి చెందిన వడకల శివ గౌడ్,రాందాస్, బాలరాం బీబీనగర్ పట్టణానికి చెందిన కాసుల మహేష్ గౌడ్ లు గురువారం బీఆర్ఎస్ మండల పార్టీ నాయకుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ వీడి బీఆర్ఎస్ పార్టీలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రచమల్ల శ్రీనివాస్ లు, మాజీ రైతు బంధు అధ్యక్షులు బొక్క జైపాల్ రెడ్డి, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్ గుప్త,ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు గురుకంటి బాలచందర్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి,శ్రీశైలం, సోమారం శంకర్, బీఆర్ఎస్వి మండల అధ్యక్షులు పచ్చిమట్ల వంశీ గౌడ్ తదితరులు పాలుగోన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన బునాదిగాని కాలువ ఆయకట్టు రైతులు

బీబీనగర్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



మండల పరిధిలోని బునాదిగాని కాలువ ఆయకట్టు రైతులు మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని హైదరాబాద్ లోని నివాస గృహంలో గురువారం కలిశారు. బునదిగాని కాల్వలో గుర్రపు డెక్క తొలగించేందుకు చర్యలు చేపట్టడంతో కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా మండలంలో చివరి గ్రామాల వరకు నీరు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే ప్రతి పంటకు రెండు సార్లు గుర్రపు డెక్క ఆకులు తొలిగించటానికి తన స్వంత నిధులు వెచ్చించి రైతులకు చివరి ఎకరం వరకు నీరు అందేలా కృషి చేస్తానని తెలిపారని చెప్పారు. త్వరలోనే బునాదిగాని,బోల్లేపల్లి కాలువలను వెడల్పు చేసి రైతులకు నీరు అందేలా కృషి చేస్తానని తెలిపినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, పొట్టోల్ల శ్యామ్ గౌడ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, నాయకులు నాయకులు జిట్ట అమరేందర్ రెడ్డి, జిట్టా వేణు, తూపల్లి కొండల్ రెడ్డి, రాములు నాయక్, రాజేందర్ నాయక్, జిట్టా యశ్వంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఉపాధి హామీ కూలి మృతి

రామన్నపేట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

ఉపాధి హామీ పథకంలో భాగంగా పనులు చేస్తుండగా ఓ కూలీ గుండెపోటుతో మృతి చెందింది. ఈ ఘటన మండల కేంద్రంలోని వన నర్సరీ వద్ద గురువారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణ కేంద్రానికి చెందిన శ్యామల లింగమ్మ (55) మండల కేంద్రంలోని వన నర్సరీ వద్ద నర్సరీ మొక్కలకు ప్యాకెట్లలో మట్టి నింపే ఉపాధి హామీ పనికి వెళ్ళింది. ఉపాధి హామీ పనుల వద్ద లింగమ్మ గుండెపోటుకు గురై తీవ్ర అస్వస్థతకు లోను కావడంతో ఆమెను 108 వాహనంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు 50 మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలికి ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నారు.

## సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వం పబ్లిక్ హాలిడే గా ప్రకటించాలి:

కొండ మల్లె పల్లి ప్రబాత వార్త ఫిబ్రవరి 13



బంజారా సేవా సంఘం మల్లేపల్లి మండల అధ్యక్షులు లాలునాయక్ మల్లేపల్లి పట్టణ కేంద్రంలోని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేపల్లి మండల అధ్యక్షులు లాలునాయక్ మాట్లాడుతూ భారతదేశంలో 15 కోట్ల మంది ఒకే భాష మాట్లాడే జనాభా ఏదైనా ఉంటే అది కేవలం లంబాడి జనాభా మాత్రమే,కాబట్టి కేంద్ర ప్రభుత్వం దీని దృష్టిలో ఉంచుకొని బంజారాల ఆరాధ్య దైవం సేవలాల్ మహారాజ్ జయంతిని దేశంలో మరియు తెలంగాణ రాష్ట్రంలో అధికారికంగా గుర్తింపు ఇచ్చి సెలవుదినంగా ప్రకటించాలి అని కోరారు. అదేవిధంగా మల్లేపల్లి మండల కేంద్రంలో ఉన్న 26 గ్రామపంచాయతీలో ఉన్న లంబాడి సోదరులు ప్రతి ఒక్కరు 15వ తారీఖున బంజారా భవన్ దగ్గర చేస్తున్న సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నాము. కాబట్టి ప్రతి ఒక్క గ్రామ పంచాయతీ నుంచి ఒకరు లేదా ఇద్దరు చొప్పున భారీ ఎత్తున వచ్చి ఈ సేవాలాల్ జయంతిని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు.

## దీర్ఘకాలిక రోగాలకు ఆయుర్వేదంతో శాశ్వత పరిష్కారం

...డాక్టర్ ఇందిర



**చింతపల్లి,13ఫిబ్రవరి,ప్రభాతవార్త:** ఆయుర్వేదంలో దీర్ఘకాలిక రోగాలకు ఆయుర్వేదంతో శాశ్వత పరిష్కారం లభిస్తుందని డాక్టర్ ఇందిర తెలిపారు.మండల కేంద్రంలోని శ్రీ సాయి సన్నిధి సాయిబాబా ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత ఆయుర్వేద వైద్యశిభిరంలో గురువారం రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అస్తవ్యస్త జీవన విధానం,కొన్ని రకాల వ్యాధులకు,స్టెరాయిడ్స్ వాడకంవల్ల మనలోని రోగనిరోధకశక్తి లోపించి షుగర్,ఒబేసిటీ, శ్వాసకోశ వ్యాధులు,ఆర్థరైటిస్‌లాంటి దీర్ఘకాలిక వ్యాధులబారిన పడుతున్నట్లు ,వీటికి రోగనిరోధక శక్తిని పెంచే మందులతోను,పంచకర్మ క్రియల ద్వారా దేహాన్ని శుద్ధి చేసి జీవన శైలిలో మార్పుల ద్వారా శాశ్వత పరిష్కారానికి వీలవుతుందని వివరించారు.ఆయుర్వేద వైద్యంతో ఎలాంటి రోగాలను సైతం నివారించవచ్చని అన్నారు.శిభిరాన్ని సందర్శించిన ఆలయ కమిటి చైర్మన్ మంచికంటి ధనుంజయ మాట్లాడుతూ ప్రతి మాసంలో ఒక గురువారం ఆలయ ప్రాంగణంలో ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించి ఆలయానికి వస్తున్న భక్తులకు ఉచితంగా వైద్య సేవలు అందించడమేకాకుండా ఉచితంగా మందులు పంపిణి చేయడం అభినందనీయమన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న శాసనమండలి చైర్మన్ మాజీ సిఎల్పీ నేత, ఎమ్మెల్యేలు

హాలియా, ప్రభాత వార్త, ఫిబ్రవరి 13:

జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు, వజ్ర తేజ రైస్ ఇండస్ట్రీస్ చైర్మన్ చిట్టిపోలు యాదగిరి కుమారుడు యశ్వంత్ అనూహ్య వివాహ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యేలు కుందూరు జైవీర్ రెడ్డి ,బి ఎల్ ఆర్ గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను వారు ఆశీర్వదించారు. వారి వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్ కర్నాటి లింగారెడ్డి, తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి మర్ల చంద్రారెడ్డి, కరుణాసాగర్, మేడేపల్లి మోహన్ రావు, రాంబాబు, వెంకట్ రాహుల్ తదితరులు ఉన్నారు.



## కళ్యాణం కమనీయం కడు రమణీయం

ఘనంగా వేణుగోపాలుని తిరు కళ్యాణోత్సవం



**నార్కట్‌పల్లి,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త** నార్కట్ పల్లి పట్టణంలోని శ్రీ శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వారిజాల వేణుగోపాల స్వామి మాస కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. మాఘ పౌర్ణమి పురస్కరించుకుని బుధవారం ప్రదోష కాలంలో స్వామి వారి దివ్య కళ్యాణోత్సవాన్ని అర్చకుల వేదమంత్రోచ్ఛరణల మధ్య ఆలయ అభివృద్ధి కమిటి చైర్మన్ దోసపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అర్చకులు స్వామి అమ్మవార్లను వధూవరులుగా అలంకరింపజేసి కళ్యాణ ఘట్టాలను వివరిస్తూ భక్తులను భక్తి పరవశంలో డోలలాడించారు.సమస్త లోక కళ్యాణార్థం నిర్వహించిన స్వామి వారి కళ్యాణం లో పాలుగొని స్వామి వారి ఆశీస్సులు తీసుకోడానికి పట్టణ ప్రజలు భారీగా తరలి వచ్చారు.కార్యక్రమంలో నార్కట్‌పల్లి మండలం మాజీ జడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య యాదవ్ దంపతులు, మాజీ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు, సామా కొండల్ రెడ్డి,పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నిందితులను కఠినంగా శిక్షించాలి

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



చిలుకూరు శ్రీ బాలాజీ దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీ రంగరాజన్ గారి పై జరిగిన దాడిని ఖండిస్తూ ఇది హిందూ ధర్మంపై జరిగిన దాడి అని దీనికి పాల్పడిన నిందితులని కఠినంగా శిక్షించాలని ఇలాంటి ఘటన పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు చెరువుగట్టు దేవస్థాన ప్రధాన అర్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ,పోతులపాటి అరుణ దంపతులు.గురువారం ఆయనను కలుసుకుని పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో సోమేశ్వర శివజ్ఞానపీఠం ధర్మాధికారి జయారపు రామకృష్ణ , కోశాధికారి నందనం హరికృష్ణ,నడింపల్లి లింగస్వామి,మర్రి హరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భక్తి భావాన్ని పెపొందించడానికి కృషి చేయాలి

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



సమాజంలో భక్తి భావం పెంపొందిచడానికి అనాది నుండి ఎన్నో మార్గాలను అనుసరించగా అందులో అందరికీ ప్రియమైనది, భజనలు, కోలాటాలు వంటి ప్రజారంజకమైన విధానాలు.వాటిని అనుసరించి మండలంలోనే కాకుండా జిల్లా వ్యాప్తంగా మంచి ప్రదర్శనలు చేసి అందరి అభిమానాన్ని అందుకోవాలని పిలుపునిచ్చారు కాంగ్రెస్ పార్టీ సనియర్ నాయకులు నల్ల వెంకన్న, యల్లారెడ్డిగూడెం మాజి ఉపసర్పంచ్ జిల్లా నాయకులు వడ్డె భూపాల్ రెడ్డి.ఇటీవలి సూర్యాపేట జిల్లా బరకత్ గూడెంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో సీనియర్ నాయకులు నల్ల వెంకన్న సహాయ సహకారాలతో మాస్టర్ చెర్వుగట్టు చారి ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన సీతారామ మహిళా భజన బృందం సభ్యులు పాల్గొని తమ చక్కని ప్రదర్శనతో ప్రథమ బహుమతి తో పాటు రూ.25000/- రూపాయలు నగదు కైవసం చేసుకున్న సందర్భంగా వారి బృందానికి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్ల వెంకన్న ,వడ్డే భూపాల్ రెడ్డి,బిఎస్పి నాయకులు మేడి అశోక్ ,ఎంఆర్‌పిఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఇంద్రకంటి ఈశ్వర్ మరియు డప్పు కళాకారులు భజన బృందానికి చిరు సన్మానం చేసి వారందరికీ పేరుపేరునా శుభాకాంక్షలు తెలియచేశారు.

## ఎంజియూ ఇండస్ట్రీ ఇన్స్టిట్యూషన్ సెంటర్ డైరెక్టర్ గా డా జక్క సురేష్ రెడ్డి నియామకం

నార్కట్‌పల్లి,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



మహాత్మా గాంధీ విశ్వ విద్యాలయం బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాల అధ్యాపకులు సురేష్ రెడ్డిని ఇండస్ట్రీ ఇన్స్టిట్యూషన్ సెంటర్ డైరెక్టర్ గా నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య ఆలువాల రవి ఉత్తర్వులు జారీ చేశారు.ఈ పదవిలో ఏడాది పాటు కొనసాగనున్న సురేష్ రెడ్డి పరిశ్రమలు మరియు యూనివర్సిటీని అనుసంధానం చేస్తూ పరిశోధనలకు,ఉపాధికి అవకాశాలు,సి ఎస్ ఆర్ వంటి అంశాలలో సమన్వయం చేయనున్నారు.ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ పోటీ ప్రపంచానికి ముఖ్యంగా ఇండస్ట్రీ అవసరాలకు తగిన నైపుణ్యాలను పెంపొందించాలంటే పరస్పర సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు.

## డిగ్రీ బ్యాక్ లాగ్ విద్యార్థులకు చివరి అవకాశం

ఫిబ్రవరి **28** చెల్లింపునకు చివరి తేదీ

**నార్కట్‌పల్లి,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం పరిధిలోని సంవత్సర ప్రాతిపదికన అభ్యసించి ఉత్తీర్ణత సాధించని విద్యార్థులకు చివరి అవకాశం గా గతంలో ప్రకటించిన తేదీలలో స్వల్ప మార్పులు చేస్తూ ఫిబ్రవరి 28 వరకు ఫీజు గడువు పొడిగించినట్లు సి ఓ ఈ డా ఉపేందర్ రెడ్డి తెలిపారు. 2011-12 ఇతిహాసం నుండి బిఏ బీకాం, బీఎస్సీ డిగ్రీలు అభ్యసించి ఫెయిల్ అయిన వారు చివరి అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.అదే విధంగా డిగ్రీ సిబిసిఎస్ విధానంలో 2016-17 విద్యా సంవత్సరం నుండి 2019-20 విద్యా సంవత్సరం వరకు అభ్యసించి ఉత్తీర్ణత సాధించని వారికి సైతం ఫిబ్రవరి 28 లోపు ఫీజులు చెల్లించాలని తెలిపారు.డిగ్రీ 3+2 విద్యా సంవత్సరం అనంతరం కేవలం రెండేళ్ల కాలవ్యవధిలో పూర్తి చేయాల్సి ఉండగా వివిధ కారణాలతో ఫెయిల్ అయిన వారికి చివరి అవకాశం గా విశ్వవిద్యాలయం కల్పిస్తున్నట్లు ,విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని 28 ఫిబ్రవరిలోగా పరీక్ష ఫీజులు సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని తెలిపారు.

## అంగరంగవైభవంగా కొనసాగుతున్న వారిజాల వేణుగోపాలుని బ్రహ్మోత్సవాలు

శాస్త్రోక్తంగా స్వామి వారి గరుడ సేవ

నార్కట్‌పల్లి,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



ప్రసిద్ధ హరిహర క్షేత్రం గోపలాయిపల్లి శ్రీశ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా గురువారం స్వామి వారి నిత్య కైంకర్యాలు, ఉదయం సాయంత్రం హోమము, బలిహరణం, సాయంకాలం గరుడ సేవను ఆలయ పురవీధుల్లో స్వామి వారిని ఊరేగించారు.భక్తులు గోవింద నామస్మరణ చేస్తూ స్వామి అమ్మవార్లను సేవి ంచారు.దేవాలయ అనువంశిక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి దంపతులు,దేవాలయ ధర్మాదాయ శాఖ నల్లగొండ సహాయ కమిషనర్ కె.భాస్కర్‌ల ఆధ్వర్యంలో అర్చకులు శాస్త్రోక్తంగా ఉత్సవాలను నిర్వహించారు.కార్యక్రమంలో అధిక సంఖ్యలో విచ్చేసిన భక్తులు , గ్రామస్థులు , ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పౌరులు బాధ్యతాయుతంగా ఉండాలి

నార్కట్‌పల్లి,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

పౌరులు బాధ్యతాయుతంగా ఉండి సమాజంలో శాంతి భద్రతలను కాపాడడంతో పాటు అన్ని విధాలుగా పోలీసులకు సహకరించడానికి ముందుకు రావాలని అన్నారు నార్కట్‌పల్లి ఎస్సై డి.క్రాంతి కుమార్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని తందూరి చాయ్ హోటల్ నిర్వాహకులు తమ స్టాలు వద్ద ఒక వినియోగదారుడు సెల్‌ఫోన్‌ను మరచిపోగా దానికి పోలీస్ స్టేషన్‌లో ఎస్సైకు అందించారు.దనిపై ఎస్సై ఆయనను అభినందించి ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.సెల్ ఫోన్ ఎవరిదో వారికి అందజేస్తామని తెలిపారు.

# పౌర్ణమి వేళ ఇంటింటా భగవన్నామస్మరణ సంకీర్తనా సుధా స్రవంతి

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** శ్రీభావనాఋషి కళానికేతన్, శ్రీశివభక్త మార్కండేయస్వామి దేవస్థానం చౌటుప్పల్ ఆధ్వర్యంలో ప్రతి మాసంలో పౌర్ణమి రోజున నిర్వహిస్తున్న ఇంటింటా భగవాన్ నామ సంకీర్తన సుధా స్రవంతి కార్యక్రమాన్ని గురువారం చిట్యాల మండలంలోని సుంకెనపల్లి గ్రామంలో శ్రీవిశ్వకర్మ మనుమయ సంఘం చౌటుప్పల్ శాఖ అధ్యక్షుడు, బీఆర్ఎస్ పార్టీ సుంకెనపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు పంతంగి మధనాచారి మాధవి దంపతుల స్వగృహంలో ఘనంగా నిర్వ హించారు. ఈసందర్భంగా గణపతి, లక్ష్మీదేవి, సరస్వతీదేవి అమ్మ వార్లకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తి కీర్తనలు, గాన నీరాజనం చేశారు. భారతీయ సంస్క ృతి సంప్రదాయాలు, ధర్మనిరతి, సనాతన ధర్మము ప్రాశస్త్యాన్ని వివరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వెలుగుతున్నప్పుడు హారతిగా మలుగుతున్నప్పుడు సురభిలంగా పరిమళాలను పరివ్యాప్తం చేసే దిశగా మనిషి ధార్మిక సంపత్తిని పెంపొందించుకోవాలని అన్నారు. ధన సంపత్తి కన్నా దైవసంపత్తి మిన్నగా భావించాలి. పౌర్ణమి హిందూ సమాజంలో ఒక ప్రత్యేకమైన పర్వదినం అని అదే విధంగా పౌర్ణమి రోజున చంద్రుని నుండి అమృత కిరణాలు ప్రసరిస్తాయని, సంకల్పించుకున్న సంకల్పాలు వేల రెట్ల ఫలితాలు ఇస్తాయన్నారు.



ఈ కార్యక్రమంలో బడుగు శ్రీరాములు, పోలోజు రాజు, బడుగు బాలరాజు, బడుగు సావిత్రి, కోనం వినోద, ముషం ప్రమీల, పోలోజు వెంకటాచారి, గంజి మార్కండేయులు, గట్టు రవి, పోలోజు కృష్ణాచారి, మార సంగమేశ్వర్, దార హరికుమార్, తిరుమలేష్, సింహాచలం, కూరెళ్ళ నరసింహాచారి, పోలోజు నాగాచారి తదితరులు పాల్గొన్నారు.




# బి ఎం వి ఆగ్రో ఇండస్ట్రీస్ ప్రారంభించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

**నకిరేకల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 13**



నకిరేకల్ మండలం మంగళపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన తీలీజు అగ్రో ఇండస్ట్రీస్ ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేసి., మరియు.నకిరేకల్ పట్టణానికి చెందిన వంటేపాక ప్రేమ్ కుమార్ నూతనంగా ఏర్పాటు చేసిన హోటల్ ను ప్రారంభించి శుభాకాంక్షలు తెలియ జేసిన., నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ గౌడ్ పి ఎ. సిఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వరరావు కొండ వెంకన్న గౌడ్ బిక్షం రెడ్డి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

# సరోజినీ నాయుడు జీవితం విద్యార్థులకు స్ఫూర్తిదాయకం

ప్రిన్సిపాల్ పెద్ది నరేందర్



**చిట్యాల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** సరోజినీ నాయుడు జీవితం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని ఆక్స్ ఫర్డ్ పాఠశాల ప్రిన్సిపాల్ పెద్ది నరేందర్ అన్నారు. స్వాతంత్ర్య సమరయోధురాలు, మొదటి మహిళా గవర్నర్, ఆంగ్ల కవయిత్రి నైటింగేల్ ఆఫ్ ఇండియా సరోజినినాయుడు జయంతిని పురస్కరించుకుని ఆంగ్ల భాషా దినోత్సవాన్ని చిట్యాల మండల కేంద్రంలోని ఆక్స్ ఫర్డ్ పాఠశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సరోజిని నాయుడు చిత్రపటానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. పాఠశాలలోని ఆంగ్ల ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి, అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సరోజిని నాయుడు దేశానికి, ఆంగ్ల బాషాభివృద్ధికి ఎంతో కృషి చేశారని తెలిపారు. సాహితీ రంగం పట్ల ఆమెకు ఉన్న మక్కువను గుర్తుచేశారు. ప్రభుత్వం ప్రత్యేకంగా ఆంగ్ల బాషాదినోత్సవం నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నమ్ముల ఆనంద కుమార్, పెద్ది పద్మ, షేక్ షమీం, ధనలక్ష్మి, జ్యోతి, స్వాతి, రమాదేవి, మాధవి, జుబేదా, మోనిక, ప్రసన్న, కీర్తి, స్వప్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిని పరామర్శించిన సీపీఐ నాయకులు

**చిట్యాల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :**



చిట్యాల పురపాలికకు చెందిన సీపీఐ నాయకుడు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి గురిజ రామచంద్రం మామయ్య కూన యాదగిరి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆయనను సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ఆపార్టీ నాయకులతో కలిసి బుధవారం పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సలహాలు పాటిస్తూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో మండల కార్యదర్శి ఎండీ అక్బర్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.కే షరీఫ్ తదితరులు ఉన్నారు.

# మందకృష్ణ మాదిగకు కలిసిన ఎంఆర్పీఎస్ నాయకులు

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి13, ప్రభాతవార్త :**



మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు, సామాజిక ఉద్యమకారుడు మందకృష్ణ మాదిగను నకిరేకల్ నియోజకవర్గానికి చెందిన ఎంఆర్పీఎస్ నాయకులు ఆయనను గురువారం హైదరాబాదులో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా మందకృష్ణకు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ సాధించినందుకు గాను, మూడు దశాబ్దాల ఉద్యమ పోరాటాన్ని గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుకు ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జ్ మేడి శంకర్, జిల్లా ప్రధానకార్యదర్శి ఎరసాని గోపాల్, నాయకులు మేడి పెరిక లింగస్వామి, బుస్సు శంకర్, మేడి కృష్ణ, జోగు ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# వడ్డే జానయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం

అందజేసిన దైద రవీందర్



**కేతేపల్లి (నకిరేకల్) ప్రభాతవార్త** ఫిబ్రవరి 13 కేతేపల్లి మండలం చీకటి గూడెం గ్రామం లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త వడ్డే జానయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో వారి మృతదేహంపై కాంగ్రెస్ జెండాను కప్పి పూలమాల వేసి నివాళులర్పించి దహన సంస్కారాలకు 5000 రూపాయలు ఆర్థిక సాయం దైద రవీందర్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కోట పుల్లయ్య మాజీ ఎంపీటీసీ నర్మదా నాగేశ్వరరావు గ్రామ శాఖ అధ్యక్షుడు కోట సీనయ్య ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు బుద్ధి గణేష్ బుద్దే గోపయ్య మధు సురేష్ సంకోజు నరేష్ వార్డు మెంబర్ వడ్డే ప్రవీణ్ దేవుని లచ్చయ్య వడ్డే ప్రభాకర్ బొజ్జ సుధాకర్ కందుకూరి నాగయ్య రమేష్ దాసరి లింగయ్య వడ్డే నాగయ్య తదితరులు పాల్గొన్నారు

# అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్ స్వాధీనం

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి13, ప్రభాతవార్త :**



చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ శివారులోని మహాత్మా గాంధీ గుడి వెనుక గల గుట్ట నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు చిట్యాల తహాశీల్దార్ కృష్ణ నాయక్ తన సిబ్బందితో వెళ్లి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తవ్వుతున్నట్లు గుర్తించారు. మట్టిని అక్రమంగా తరలిస్తున్న టిప్పర్ ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. పోలీసులకు సమాచారం అందించి టిప్పర్ ను స్టేషన్ కు తరలించారు.

# ఆక్స్ ఫర్డ్ పాఠశాలలో తెలుపు దినోత్సవం

**చిట్యాల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** చిట్యాల పురపాలిక పరిధిలోని ఆక్స్ ఫర్డ్ పాఠశాలలో బుధవారం ఖీ తెలుపు దినోత్సవం ఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు తెలుపు రంగు దుస్తులను ధరించి కార్యక్రమానికి హాజరయ్యారు. తెలుపు రంగుకు సంబంధించిన వస్తువులను, ప్రత్యేకంగా తయారు చేసిన ఆకృతులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పెద్ది నరేందర్ మాట్లాడారు. తెలుపు రంగు శాంతికి చిహ్నామని, శాంతిని కాపాడడం ప్రతిఒక్కరి బాధ్యత అన్నారు. శాంతి యుతమైన వాతావరణం లేకపోవడంతో సమాజంలో హింస పెరిగి పోతుందని అందుకే ప్రతి ఒక్కరూ శాంతియుత సమాజం కోసం కృషి చేయాలన్నారు. శాంతి మార్గం గాంధేయ మార్గమని, అందరు దానిని ఆ చ ం రి ం చా ల ని సూచించారు. విద్యార్థులకు తెలుపు రంగుపై అవగాహన కల్పించేందుకు వారిలోని నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి ఇలాంటి కార్య క్రమాలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పెద్ది పద్మ, షేక్ షమీం, ఎం. ధనలక్ష్మి, ఎస్. జ్యోతి, పి. స్వాతి, పి. రమాదేవి, ఎన్. మాధవి, జుబేదా, కె. మోనిక, సీహెచ్. ప్రసన్న, ఎస్. కీర్తి, బత్తుల కన్నయ్య, బి. స్వప్న, జె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణకు విద్యాశాఖ మంత్రిని నియమించేది ఎప్పుడు?

*కొండ మల్లె పల్లి ప్రభాత వార్త ఫిబ్రవరి 13*

శీనీ। జిల్లా ఉపాధ్యక్షుడు రామావత్ లక్ష్మణ్ నాయక్ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 13 నెలలు గడుస్తున్నప్పటికీ విద్యా రంగానికి కనీసం ఓ ప్రత్యేక శాఖను నియమించ కుండా జాప్యం చేస్తూ విద్యారంగాన్ని గాలికి వదిలేసి కేసిఆర్ అడుగుజాడల్లోనే రేవంత్ రెడ్డి ప్రయాణం చేస్తున్నాడని ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు రమావత్ లక్ష్మణ్ నాయక్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు.గురువారం కొండమల్లేపల్లి ఎస్ఎఫ్ఐ 6వ మండల మహాసభ శ్రీ కాంతి జూనియర్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగం పరిస్థితి అస్తవ్యస్తంగా మారిపోయింది అని ఎటువంటి పట్టింపులు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నామమాత్రంగా వ్యవహరిస్తూ చేతులు దులుపుకుంటున్నది అని వారు కాంగ్రెస్ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. ఒకపక్క గురుకుల విద్యాలయాల లో ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు మరణిస్తుంటే మరోపక్క ప్రభుత్వ విద్యాసంస్థలన్నింటిలో అర కొర సౌకర్యాలు, అధ్యాపకుల లేమి, మంచినీరు సమస్య, సరిపోనీ తరగతి గదులు, శిధిలావస్థలో బిల్డింగులు, అద్య భవనాల్లో విద్యాసంస్థల నిర్వ



హణ లాంటి లోపాలతో ప్రభుత్వ విద్యా సంస్థలు కొట్టుమిట్టాడుతుంటే ప్రభుత్వ విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వ చేయూత ఏమాత్రం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి కేటాయించిన బడ్జెట్ విద్యాసంస్థల నిర్వహణకు ఉద్యోగుల జీత పత్యాలకు కూడా సరిపోని స్థితి ఉన్నదని ఈ సందర్భం లో ప్రతి సంవత్సరం విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే కొత్త సీసాలో పాత సార చందంగా విద్యార్థులకు పాత సమస్యలు పరిష్కారం కాకపోగా కొత్త సమస్యలు తోడై స్వాగతం పలుకుతున్నాయని అన్నారు. అంతేకాకుండా సంవత్సరాల తరబడి స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని అమలు చేయకుండా వేల కోట్ల రూపాయలను పెండింగ్ లో ఉంచి విద్యార్థులకు మొండి చేయి చూపిస్తున్నారని తెలిపారు. విద్యారంగంలో కొంతమేరకైనా సమస్యలు పరిష్కరించబడాలి అంటే కొఠారి కమిషన్ సూచించిన మేరకు రాష్ట్ర బడ్జెట్లో 30 నిధులు కేటాయించి కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగం పట్ల చిత్తశుద్ధి చాటు కోవాలని వారి డిమాండ్ చేశారు. విద్యాశాఖ మంత్రిని నియమించాలని, విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని, పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈనెల 19,20 తేదీలలో నల్గొండ జిల్లా కేంద్రంలో నిర్వహించే జిల్లా మహాసభలో నల్గొండ జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం కోసం నల్గొండ పట్టణ కేంద్రంలో జరిగే 45వ మహాసభలను జయప్రదం చేయాలని అన్నారు. ..ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ సిద్దు విజయ్ శివసాయి మురళి త్రిష శైలేజా పూజ కొర్ర దేనిష్ శరత్ రాము నందిని తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ ఎం ఎస్ క్యూబిక్ మీటర్ కొలతలు రద్దు చేయాలి

*కొండ మల్లె పల్లి ప్రభాత వార్త ఫిబ్రవరి 13*

కొండ మల్లేపల్లి..కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఎన్ ఎం ఎస్, క్యూబిక్ మీటర్ కొలతలు తక్షణమే రద్దు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాల పెల్లి ఆనంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కొండ మల్లేపల్లి మండలం పెల్లి గ్రామంలో ఉపాధి కూలీల పని ప్రదేశంలో వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వం నమోదు కార్య క్రమంలో ఆనందు మాట్లాడుతూ ఎన్ ఎం.ఎం.ఎస్(నేషనల్ మానిటరింగ్ సిస్టం) ద్వారా పని ప్రదేశంలో కూలీల ఫోటోలు స్మార్ట్ ఫోన్స్ ద్వారా మేట్ మస్టర్ అప్లోడ్ చేస్తేనే వేతనాలు బ్యాక్ అకౌంట్లో వస్తాయి ఇది చట్ట వ్యతిరేకమైన చర్యని వారు అన్నారు గ్రామ ప్రాంతంలో సిగ్నల్ రాక డేటా సరిగా రాక పోవడం వల్ల ఆ రోజు వేతనాలు రాని పరిస్థితి ఉన్నది గ్రామీణ ఉపాధి కూలీలను గిరిజన ఇతర పేదలను పనికి దూరం చేసెడమే అవుతుందని పనిచేయగలిగిన ప్రతి ఒక్కరికి పని చూపాలని చట్టం ఇచ్చిన మోలిక




అంశాన్ని అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం చేస్తుందని ఆరోపించారు పనిచేసే వాచర్లకు 300 రోజుల పని కల్పించాలని రెగ్యులర్గా వాచర్లకు పని కల్పించాలని రోజుకూలి ఉపాధి కూలీలకు 600 రూపాయలు ఇవ్వాలని క్యూబిక్ మీటర్ విధానం ఎన్.ఎం.ఎం.ఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కావలి కృష్ణయ్య కూలీలు సైదమ్మ కదారి నారయ్య కే లక్ష్మమ్మ ఊరే ఈదమ్మ పాల్గొన్నారు

# ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలి

...బుడిగ వెంకటేష్

**చింతపల్లి,13ఫిబ్రవరి,ప్రభాతవార్త:** మోడల్ స్కూల్స్,కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన వసతి కల్పించాలని ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం మోడల్ స్కూల్స్ జిల్లా అధికారి ,డిప్యూటి డైరెక్టర్ దుర్గాప్రసాద్కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలలు ప్రారంభించి సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన వసతి కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని అన్నారు.విద్యార్థులు తిని తినక పాఠశాలకు చేరుకుంటే మధ్యాహ్న సమయానికి భోజనం అందని పరిస్థితి నెలకొందని ,ఆ పరిస్థితుల్లో అర్ధాకలితో అలమటించడం జరుగుతుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నేటి బాలలే రేపటి పౌరులని చెబుతున్నారు తప్ప ఆచరణలో తీసుకురావడంలో విఫలమయ్యారని అన్నారు.తక్షణమే అధికారులు స్పందించి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి నీరుడు అంజయ్య,ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఆమ్తుల్ జమాల్ అస్రా,ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు రామావత్ లక్ష్మణ్, నేరల్లపల్లి జైచరణ్ ,గణేష్,బ్రహ్మం,తదితరులు పాల్గొన్నారు.




# రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం

*చింతపల్లి,13ఫిబ్రవరి,ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపిడివో సుజాత ఓటరు జాబితాపై వివిధ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు.త్వరలో ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వివిధ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించినట్లు ఎంపిడివో తెలిపారు.ఈ సందర్భంగా ఆమె ఓటర్ల ముసాయిదాపై మాట్లాడారు. జాబితాలో ఏమైనా మార్పులు,తప్పులు ఉంటే అభ్యంతరాలు చెప్పాలని సూచించారు.పోలింగ్ స్టేషన్లకు సంబందించి వివరాలు జాబితాలో ప్రచురించడం జరిగిందన్నారు.ఎన్నికల ప్రక్రియలో భాగంగా సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని ,అభ్యంతరాలను సేకరించారు. మండలంలోని 36 గ్రామపంచాయతీలకుగాను పోలింగ్ స్టేషన్లు 83,,45304 ఓటర్లు,14 ఎంపిటిసి స్థానాలు ఉన్నాయని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, బిజెపి నాయకులు వెన్నం శేఖర్,సిపిఐ మండల కార్యదర్శి పూల వెంకటయ్య,సిపిఐ మండల కార్యదర్శి ఉరుకుంట్ల రాములు, తదితరులు పాల్గొన్నారు.




# పరీక్షలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

...దుర్గ ప్రసాద్



**చింతపల్లి,13ఫిబ్రవరి,ప్రభాతవార్త:** పదవ తరగతి,ఇంటర్మీడియట్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి,రాష్ట్రస్థాయిలో పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని మోడల్ స్కూల్స్ జిల్లా అధికారి ,డిప్యూటి డైరెక్టర్ దుర్గప్రసాద్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని ఆదర్శ మోడల్ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశమై ఈ విద్యాసంవత్సరంలో విద్యార్థులు సబ్జెక్టులవారీగా సామర్థ్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు ఉత్తమ ఫలిశ్రతాలు సాధించేవిదంగా చూడాలన్నారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్లో ఉత్తమ ఫలితాలు సాధించి,రాష్ట్రస్థాయిలో పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు.ప్రత్యేక తరగతులను నిర్వహించి వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు.అలాగే విద్యార్థులకు వసతి గృహంలో అందిస్తున్న భోజనం నాణ్యత పాటించి మెనూ ప్రకారం అందించా లన్నారు. వసతి గృహం విద్యార్థుల ఆరోగ్యంపట్ల శ్రద్ధ వహించా లన్నారు. వచ్చే విద్యాసంవత్సరం విద్యార్థుల సంఖ్య పెంచేలా, విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాలపై నమ్మకం కల్పించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.అనంతరం రికార్డులు పరిశీలించారు. వారి వెంట మండల విద్యాశాఖ అధికారి నీరుడు అంజయ్య,ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఆమ్తుల్ జమాల్ అస్రా,పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

# కనుకుల జ్యోతి మృతికి మాజీ జెడ్పిటిసి నర్సింహ సంతాపం

*కట్టంగూర్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*



మండలంలోని పామనుగుండ్ల గ్రామానికి చెందిన కనుకుల జ్యోతి గుండెపోటుతో మరణించగా,ఆమె పార్థివదేహానికి కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి, పిసిసి డెలిగేట్ సుంకర బోయిన నరసింహ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కాగా కనుకుల జ్యోతి నల్లగొండ మాజీ జెడ్పిటిసి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుమ్మల మోహన్ రెడ్డి సోదరి. నివాళులు అర్పించిన వారిలో నల్లగొండ డిసిసి కార్యదర్శి మాద లింగ స్వామిగౌడ్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ చౌగోని సాయిలుగౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు వల్లపు శ్రీనివాస్ రెడ్డి, కనుకుల వెంకట్ రెడ్డి, కనుకుల ధర్మారెడ్డి, మందడి సత్తిరెడ్డి, కనుకుల జాన్ రెడ్డి, బండారి ఎల్లయ్య, బొడ్డుపెల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల బరిలో జనసేన

నేరేడుచర్ల ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల లో జనసేన పార్టీ పోటీ చేస్తుందని హుజూర్ నగర్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్ చార్జ్ సరికొప్పుల నాగేశ్వరరావు అన్నారు, ఆయన గురువారం నేరేడుచర్లలో ఎన్నికల కమిషన్ జనసేన పార్టీకి ఎన్నికలలో శాశ్వత గుర్తు గా గ్లాస్ గుర్తును కేటాయించిన సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎంపిటిసి, జడ్ పి టిసి, మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు వెల్లడించారు, ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన 21 స్థానాల్లో



గెలుపొందిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం గా పవన్ కళ్యాణ్ చేపడుతున్న అభివృద్ధి పనులను తెలుగు రాష్ట్రాల ప్రజలు గమనిస్తున్నారని అన్నారు, తెలంగాణ రాష్ట్రంలో కూడా అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేసినట్లు తెలిపారు, గతంలో జరిగిన ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేసి ప్రజాభిమానం పొంది సాధించిన ఓట్ల శాతాన్ని పరిశీలించి గ్లాస్ గుర్తును కేటాయించడం పట్ల ఆయన ఎన్నికల కమిషన్ కు కృతజ్ఞతలు తెలిపారు, ఈ గుర్తు కేటాయించడం పట్ల ఓట్ల శాతం పెరిగి మరిన్ని విజయాలు సాధించే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు, రాష్ట్రంలో భవిష్యత్తులో జరిగే శాసనసభ ఎన్నికల్లో గెలుపొంది అసెంబ్లీలో జనసేన పార్టీ ప్రవేశిస్తుందని ధీమా వ్యక్తం చేశారు, ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు శివ సాయి, గోవర్ధన్, కొమురాజు శీను, కీసర నరేష్, పి ల్లుట్ల రమేష్, సాయి చరణ్, చందు, మల్లయ్య, రామ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి. ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:




ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభాచార్యులు, రామాచార్యులు, లక్ష్మీ నరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సీతారామ చంద్ర స్వామి వారి కళ్యాణం

హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :

హుజూర్ నగర్ పట్టణ పరిధి లోని ఫణిగిరి గుట్టపై స్వయం వ్యక్తంగా వెలసిన సీతారామ చంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం గురువారం తెల్లవా రుజామున అర్చకులు అశేష భక్తుల నడుమ అంగరంగ వైభ వంగా నిర్వహించారు. మేళ తాళాల తో స్వామి వారిని గుట్టపై నుంచి కళ్యాణ వేదికకు భక్తులు పల్లకి మీద తీసుకొచ్చా రు. ముందుగా 108 దివిటీ లతో ఎదుర్కోలు ఉత్స వం నిర్వహిం చారు. స్వామివారి వైపు అర్చ కులు మురళి కృష్ణమాచార్యు లు, అమ్మవారి వైపు యాగ్నీకు లు వేదాంతం మోహన కృష్ణమా చార్యులు ఎదురుకోలు ఉత్స వాన్ని చలోక్తులతో ఆద్యంతం వైభవంగా నిర్వహించారు. కార్య నిర్వ హణాధికారి గుజ్జుల కొండా రెడ్డి ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు స్వామి వారికి సమర్పించారు. తెల్లవారుజా మున బ్రాహ్మీ ముహూర్తంలో స్వామివారికి అమ్మవార్లకు జీలకర ను అర్చక స్వాములు అలంకరించారు. మొదట విశ్వక్సే నారాధన, వాసుదేవ పుణ్యా హవాచనం చేసి కంకణ ధారణను అర్చకులు వేదోక్తంగా నిర్వహించారు. పాద ప్రక్షాళన చేసి అమ్మవారి మెడలో మంగళ సూత్రాన్ని అలంకరింప జేశారు. అలాగే ఈ బ్రహ్మో త్సవాల్లో భాగంగా గుట్ట దిగువన ఉన్న కళావేదికపై రంగస్థలం కళాకారుల సంక్షేమ సంఘం వారిచే డ్యాన్స్ బేబీ డ్యాన్స్ అత్యంతం ఉర్రుతలూగించింది. మధ్యాహ్నం 12 గంటలకు శ్రీ



సీతారామ చంద్ర స్వామి అన్న దాన కమిటీ వారిచే భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వ హించారు. గట్టు వద్ద స్టేజిపై అన్నమయ్య భజన మండలి గీతా గోవిందం భజన మండలి ల వారిచే భజన కార్యక్రమం ఆద్యం తం రసరమ్యం గా కొనసాగింది. ముఖ్యంగా రామా విడువను నిన్ను.... మనసారా హరి భజన చేయరా... కీర్తనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కళ్యాణోత్స వం సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గుట్టపై మంచినీటి సౌకర్యం, ప్రథమ చికిత్స కేంద్రం తోపాటు ప్రసాద వితరణ గావిం చారు .కార్యక్రమం లో పట్టణ ప్రముఖులు భక్తులు, స్థాన అర్చ కులు, దేవాలయ అభివృద్ధి సమితి సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు

# యు డైస్ ప్రొఫైల్ ను తక్షణమే అప్డేట్ చేయాలి

భువనగిరి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



యు డైస్ ప్రొఫైల్ ను తక్షణమే అప్డేట్ చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖాధికారి కె. సత్యనారాయణ మండల విద్యా శాఖ అధికారులను ఆదేశించారు . గురువారం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయ గ కోఆర్డినేటర్ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో విద్య కార్యక్రమాలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు .ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి సత్యనారాయణ మాట్లాడుతూ యుడైస్ లోని ప్రొఫైల్ వెంటనే అప్డేట్ చేయాలని, అపార్ కార్డుల పని వేగవంతం చేయాలని, బేస్ లైన్, మిడ్లైన్ టెస్ట్ వివరాలను 100 శాతం అప్డేట్ చేయాలని, ఏ ఏ పీ సి ల ద్వారా పూర్తి అయిన పనులను మొబైల్ యాప్ నందు నమోదు చేయాలన్నా రు. ఎంఈఓ లు అందరూ పదవ తరగతి పరీక్ష కేంద్రాలను సందర్శించి భౌతిక వనరులను పరిశీలించి నివేదిక ఇవ్వాలని తెలిపినారు. రాబోవు 10వ తరగతి పరీక్షల విషయమై ఏ విధమైన చర్యలు తీసుకోవాలో సూచనలు చేశారు. ఈ సమావేశంలో కార్యాలయ సహాయ డైరెక్టర్ ప్రశాంత్ రెడ్డి, డిసిఇబి కార్యదర్శి డి పాండు, ఎ సి జి ఈ రఘురాం రెడ్డి, ఏ ఎం ఓ శ్రీనివాసులు, ప్లానింగ్ కోఆర్డినేటర్ శ్రీహరి అయ్యంగార్ ,మండల విద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాపై కొనసాగుతున్న దాడులు

## ..స్పెషల్ డ్రైవ్ తో 71 కు చేరిన కేసుల

## నమోదుఅక్రమార్కుల గుండెల్లో పరిగెడుతున్న రైలు

భువనగిరి ,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

అక్రమ ఇసుక రవాణా అరికట్టడంలో రాచకొండ పోలీసులు మరోసారి పిడికిలి బిగించారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ, అక్రమంగా ఇసుక తవ్వకాలు, రవాణా చేపట్టే వారిపై రాచకొండ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. గత కొన్ని రోజులుగా రాచకొండ కమిషనరేట్ పరిధిలో అక్రమ ఇసుక రవాణా మీద పోలీసుల ప్రత్యేక నిఘా కొనసాగుతోంది. ఈ క్రమంలో రెండో రోజు లుగా కొనసాగిన స్పెషల్ డ్రైవ్ తో అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న వాహనాలను స్వాధీనం చేసుకొని 71 కేసులను నమోదు చేశారు ఎల్బీనగర్ జోన్ - 26 కేసులు, మల్కాజిగిరి జోన్ - 23 కేసులు, యాదాద్రి భువనగిరి జోన్ - 10 కేసులు, మహేశ్వరం జోన్ 12 కేసులను రాచకొండ కమిషనరేట్ పరిధిలోని పోలీసులు నమోదు చేశారు. నాలుగు జోన్లలో మొత్తం 107 మంది నిందితుల మీద 71 కేసులు నమోదు



చేయడంతో పాటు 44 ఇసుక డంపులలోని 58 లక్షల 72 వేల రూపాయల విలువైన 3762 టన్నుల ఇసుకను సీజ్ చేసి 9 లారీలు, 5 టిప్పర్లు, ఒక మినీ వ్యాన్ ,8 ట్రాక్టర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు(ఐపీఎస్) మాట్లాడుతూ.. ఇసుక మాఫియాను అరికట్టడంలో రాచకొండ పోలీసులు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని, ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై మరింత కఠినంగా వ్యవహరించి, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇక ముందు కూడా తమ దాడులు ఇలాగే కొనసాగుతాయని, నేరస్తులను ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.

# పౌరులు బాధ్యతాయుతంగా ఉండాలి

నార్కట్పల్లి,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

పౌరులు బాధ్యతాయుతంగా ఉండి సమాజంలో శాంతి భద్రతలను కాపాడటంతో పాటు అన్ని విధాలుగా పోలీసులకు సహకరించడానికి ముందుకు రావాలని అన్నారు నార్కట్పల్లి ఎస్సై డి.క్రాంతి కుమార్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని తందూరి చాయ్ హోటల్ నిర్వాహకులు తమ స్టాలు వద్ద ఒక వినియోగదారుడు సెల్ఫోన్ను మరచిపోగా దానికి పోలీస్ స్టేషన్లో ఎస్సై కు అందించారు.దనిపై ఎస్సై ఆయనను అభినందించి ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.సెల్ ఫోన్ ఎవరిదో వారికి అందజేస్తామని తెలిపారు.



# కేంద్రాలపై అఖిలపక్ష సమావేశం

త్రిపురారం. ప్రభాతవార్త:

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ కొరకు మండలంలోని 12 ఎంపీటీసీల పరిధిలో నిర్దేశించిన పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాల స్వీకరణకు గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కు న్ రెడ్డి విజయ కుమారి అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని 12 ఎంపీటీసీల పరిధిలోని 66 పోలింగ్ కేంద్రాలను ప్రాథమికంగా గుర్తించామని, వాటిపై అభ్యంతరాలు ఉంటే తమకు తెలియజేయాలన్నారు. ఎన్నికల కమిషన్ మార్గ నిర్దేశాల మేరకు 700 ఓటర్ల కు ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి, అనుముల శ్రీనివాసరెడ్డి, రామచంద్రయ్య,చిలుముల శ్రీను, బి ఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పామోజు వెంకటాచారి, అనుముల శ్రీనివాస్ రెడ్డి, కామర్ల జానయ్య, కార్యాలయ పర్యవేక్షకులు అ లుగుపల్లి దయాకర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ చెన్నూరి భరద్వాజ్ తదితరులున్నారు.



# తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

## జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గా, గడ్డం రామక్రిష్ణ,, యం డి, అంజద్ పాషలు ఎన్నిక

**ములుగు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** విశ్రాంత ఉద్యోగుల భవనములో జంపాల రవీందర్ గారి అధ్యక్షతన జరిగిన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా మహసభలో 9, మందితో జిల్లా రైతు సంఘం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైన కమిటీని ప్రకటించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,,,పష్యపద్మ గారు,, అధ్యక్షులుగా, గడ్డం రామక్రిష్ణ,, ప్రధాన కార్యదర్శి యం డి, అంజద్ పాష, ఉపాధ్యక్షులుగా బండి నర్సయ్య,, సహాయ కార్యదర్శి గా భట్టి సంతోష్,, కోశాధికారిగా జక్కుల అయిలయ్య,,, సభ్యులు గా బండారి శ్రీనివాస్, యం డి నాసర్,,వడి సారయ్య,గారలను ప్రకటించిన పష్య పద్మ గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కమిటీ అందరూ రైతాంగ ఉద్య మాలకు నాయకత్వం వహించాలని సమరశీల ఉద్యమాలు నిర్వహించాలని సూచించారు, ఈ మహభలో పలు నిర్ణయాలు చేయడం జరిగినది,1), గోదావరి జలాలను ఈ ప్రాంతంలోని అన్ని ప్రధాన చెరువులకు అనుసంధానం చేయాలని,2), ములుగు మండలం లోని భొగ్గుల వాగు పైన డ్యాం నిర్మించాలని దాని ద్వారా పది గ్రామాల రైతులకు



సాగునీరు అందుతుంది అలాగే వర్షాకాలంలో రహదారి సౌకర్యం కూడా కలుగుతుంది,3), ములుగు నుండి రంగాయచెరువుకు వెలుతున్న పైప్ లైన్ ను పొట్లాపూర్ వద్ద గల ఏదుళ్ళ చెరువు దగ్గర చెక్ పాయింట్ పెట్టినట్లైతే ఆ ప్రాంతంలోని పదిగ్రామాలకు సాగునీరు అందుతుంది,,4),గోవిందరావుపేట మండల లోని లక్నావరం చెరువు నుండి మచ్చాపూర్ గ్రామ చెరువులకు కాలువ ద్వారా నీరు అందించాలని,5), తాడ్వాయి మండలం లోని నర్సాపూర్ వద్ద గల జంపన్న వాగు పైన ప్రాజెక్టు నిర్మించాలని, వాజేడు మండలం లోని క్రిష్ణాపురం వద్ద గల మొండికుంట ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని,, వెంకటా పురం మండలం లోని పాలెంవాగు ప్రాజెక్టు కాలువలు నిర్మాణం చేపట్టాలని,,6),శిశిశిశి, కాలువలు పూడిక తీత పనులు పూర్తి చేయాలని,దాని ద్వారా నీటిని సరఫరా చేయాలని,,7), ఇంకా ఎన్నికల హామీలను పూర్తిగా అమలు చేయాలని,8),రైతు పంటలకు కనీస మద్దతు ధర చట్టం చేయాలని,9), ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు 90, శాతం సబ్సిడీ తో రైతులకు అందించాలని,10), పోడు భూములకు గిరిజనుల తో పాటు గా గరిజనేతరులకు కూడా అటవీ హక్కుల పట్టాలు అందించాలని, తదితర తీర్మానాలు ఆమోదించడం జరిగినది, ఇవన్నీ పరిష్కారం అయ్యే వరకూ సమరశీల ఉద్యమాలు నిర్వహించాలని సూచించారు ఈ మహభలో పాల్గొన్నవారు సిపిఐ జిల్లా కార్యదర్శి తోట మల్లిఖార్జునరావు గారు, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్,మామిడల సమ్మిరెడ్డి గారు తదితరులు పాల్గొన్నారు..

# మినీ మేడారం జాతరలో ఉచిత వాటర్ బాటిల్ మరియు కూల్ డ్రింక్స్ పంపిణి

**ములుగు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :**



తాడ్వాయి మండలం కేంద్రంలో గల మినీ మేడారం లో భూక్య జంపన్న టిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు విషయాన్నీ గ్రహించిన భూక్య జంపన్న గత రెండు రోజులనుండి 800 వాటర్ బాటిల్ లు దాహంతో వున్నా ప్రజలకు అందచేశారు. అలాగే సిబ్బందికి కూల్డ్రింగ్ కూడా అందచేశారు అలాగే మానవత్వం చాటుకున్న మన భూక్య జంపన్న సేవ చేయటంలో ప్రతి చోట ఉండి తనకు కుదిరినంత సహాయం చేస్తున్నారు అదేవిధంగా వివిధ కార్మికుల దాహన్ని తీర్చారు కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్. మండల పార్టీ అధ్యక్షులు దండుగుల మల్లయ్య, నార్లాపూర్ సర్పంచ్ సిద్ధబోయిన చిన్నక్క శివరాజ్ ఉప సర్పంచ్ అజ్మీర రతన్సింగ్ రైతు కమిటీ అధ్యక్షులు నల్ల మొక్క లక్ష్మి సమ్మయ్య సామాన్య కమిటీ సభ్యులు ఎడవల్లి మధుసూదన్ రెడ్డి,మరియు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ములుగులో ఘనంగా ధ్యానోత్సవం

### హార్ట్ ఫుల్ నెస్ సంస్థ ఆధ్వర్యంలో,శ్రీ రామచంద్ర మిషన్



ములుగు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :ములుగు జిల్లా కేంద్రంలో గత మూడు రోజుల నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో హార్ట్ ఫుల్ నెస్ సంస్థ ఆధ్వర్యంలో ద్యానోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ములుగు పట్టణ కేంద్రం లోని పురుషులు, మహిళలు, యువకులు,పిల్లలు ప్రతీ రోజు 150 మందికి తగ్గకుండా హాజరయ్యారు. ఈ. కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షుడు



అధ్యక్షుడు సిరికొండ బలరాం, సెయింట్ ఆంటోనీ స్కూల్ కరెస్పాండెంట్ కందాల రమేష్ లు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఆధునిక యాంత్రిక ఉరుకుల పరుగుల జీవన విధానంలో ఎదురయ్యే మానసిక ఒత్తిడి, ఆందోళను సులువుగా అధిగమించేందుకు ధ్యానం ఒక గొప్ప సువర్ణావకాశం అన్నారు. ఈ ద్యానోత్సవం లో హార్ట్ ఫుల్ నెస్ భూపాలపల్లి జిల్లా కోఆర్డినేటర్ ఒడ్నాల శ్రీనివాస్ ,మాధవి, పడమటి నరేష్,మాకుల సంతోష్ , తిరుమలేష్,తిరుపతి రావు, ప్రమీల, సవేరా, లీల, సంగ రంజిత్ కుమార్ , సిరాజ్ తదితర. సభ్యులు పాల్గొన్నారు. ఈ మూడు రోజుల దినోత్సవం నేర్చుకోవడం ద్వారా ప్రజలకు ఒత్తిడి లేని ఆరోగ్యకర జీవితాన్ని కొనసాగించడానికి బావుంది అని వచ్చిన ప్రజలు అన్నారు. ములుగు పట్ట కార్యక్రమాన్ని నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

# ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి చొరవతో ములుగు జిల్లా పారశాలలను ఎంపిక చేసిన దిశా ఫౌండేషన్

### ఇంగ్లీష్ బోధనలో మెలకువలను పెంపొందించే లక్ష్యం
### మండలానికి 6 పారశాలలు (54) ఎంపి కపారశాలలను
### పర్యవేక్షించిన బృందం
### ఇంగ్లీషులో విద్యార్థుల ప్రతిభను అభినందించిన దిశా ఫౌండేన్





**ములుగు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి పానిని చొరవతో ములుగు జిల్లాలో దిశా ఫౌండేషన్ వారు ఈసీఐఎల్ వారి ఆర్థిక సహకారంతో మండలానికి ఆరు ప్రాథమిక పాఠశాలల చొప్పున జిల్లాలో 54 పాఠశాలలను ఎంపిక చేసి అందులోని ఉపాధ్యాయులకు ఇంగ్లీష్ బోధనపై ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగింది. ప్రాథమిక పాఠశాలలో దిశ ఫౌండేషన్ వారు చేపట్టినటువంటి ఇంగ్లీష్ బోధనలో మెలకువలు విద్యా సంబంధ ప్రోత్సాహ కార్యక్రమాలను పర్యవేక్షించుటకు ఈసిఐఎల్ బృందం మురళీధర్ జనరల్ మేనేజర్, డాక్టర్ పి వేణుబాబు చీఫ్ మెడికల్ ఆఫీసర్, దుర్గాప్రసాద్ పర్సనల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఈరోజు ములుగు జిల్లాలో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా బృందం సభ్యులు దిశా ఫౌండేషన్ వారు ములుగు జిల్లాలో దత్తత తీసుకున్నటువంటి పాఠశాలల్లో చేపడుతున్న కార్య క్రమాలను పర్యవేక్షించి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ములుగు మండలం లోని బండారుపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల ప్రతిభను మరియు వారు ప్రదర్శించి నటువంటి నాటకాలను వీక్షించి విద్యార్థులను అభినందించడం జరిగింది. తదనంతరం ఇసిఐయల్ టీం మరియు దిశ ఫౌండేషన్ వారు



జిల్లా కలెక్టర్ దివాకర గారిని కలిసి పాఠశాలల్లో ఈ కార్యక్రమం ద్వారా చేపట్టిన ప్రగతిని తెలియచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో దిశా ఫౌండేషన్ ప్రతినిధులు ఐశ్వర్య, ప్రతిభ, డి ఎం అండ్ హెచ్ ఓ గోపాల్ రావు, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు అర్షం రాజు, గుల్లపెల్లి సాంబయ్య మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా సరోజినీ నాయుడు జయంతి వేడుకలు

**చొప్పదండి ప్రభాతవార్త**

పట్టణంలోని హరికిషన్ ఉప్పునపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల పరిధిలోని ఆర్నకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సరోజినీ నాయుడు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆంగ్లభాష దినోత్సవాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు యు.జలపతి మాట్లాడుతూ విద్యార్థులందరూ ఆంగ్ల భాష లో నైపుణ్యాన్ని పెంపొందించు కోవాలని తద్వారా ప్రపంచంలో విద్య ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఆంగ్ల భాష ఉపాధ్యాయులు కే శారద, బి సుధారాణి ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. అదేవిధంగా విద్యార్థులందరికీ స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు ఆర్నకొండలో పాఠశాల ఉపాధ్యాయులు కాని గంటి రాజమోళి హరిత శ్రీకాంత్ ప్రార్థన అనిత లక్ష్మి కిషన్ మీనాక్షి విజయలక్ష్మి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు..



# ఇంటి పన్నులు వందశాతం వసూలు చేయాలి

**ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ**

మేళ్లచెరువు ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగిన మండలస్థాయి సమావేశంలో ఎంపిడివో ఖాజా అజ్గర్‌అలీ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామా ల్లో ఇంటి పన్నులు నూటికి నూరుశాతం వసూలు చేయాలని అన్నారు. ఉపాధి హామీ పనుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని, అన్ని గ్రామపంచాయితీల్లో నర్సరీలపట్ల ప్రతే ్యక శ్రద్ధ తీసుకోవాలని, ఉపాధి హామీలో మంజూరైన 57 పశువుల కొష్టాలు, 16 ఇంకుడు గుంతలు, 28 మరుగుదొడ్లు, మార్చి 15 లోపులో నిర్మాణా లు పూర్తి చేయాలని అన్నారు. శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయం వద్ద నిర్మిస్తున్న సామూహిక మరుగుదొడ్ల నిర్మాణ పను లు వారం రోజుల్లో పూర్తి చేయాలని, మహా శివరాత్రి తిరునాళ్ల జాతర ఏర్పాట్లు, భక్తులకు సౌకర్యాల కల్పన గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, గ్రామాల్లో పుర వీధుల పరిశుభ్రత, పారిశుద్ధ్యం, త్రాగునీరు, వీధిలైట్లు, మొక్కల సంరక్షణ, ప్రభుత్వ ప్రజా సంక్షేమ




పథకాల అమలు గురించి శ్రద్ధ చూపాలని కోరారు. ఈ సమా వేశంలో ఏపివో కన్నెకంటి శైలజ,ఎంపివో మహ్మద్‌అబ్దుల్‌ఫరీద ్,పవన్‌కుమార్, మోసిన్,గురవ ారెడ్డి,ఉపేందర్,న కు మార్,దీప్తి,రాజశేఖరరెడ్డి,మహ్మద్ అబ్దుల్ సుభానీ,గోపిశెట్టి చంద్రకళ,షేక్ అబ్దుల్ రహమాన్,అల్లుగుబెల్లి సందీప్‌రెడ్డి, రాంబాబు,క ృష్ణవేణి,అశ్వని,కృష్ణ,వెంకటరెడ్డి,అరు ణ,బోయ,సైదా,వీరయ్యతోపాటు మండల పరిషత్,ఈజిఎస్ ఉపాధి హామీ,గ్రామ పంచాయతీల సిబ్బంది పాల్గొన్నారు.

# ఫణిగిరి సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధికి కృషి

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణ పరిధిలోని ఫణిగిరి సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధికి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో కృషి చేస్తానని మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం వేణుగోపాల సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని ఆయన స్థానిక నాయకులతో కలిసి సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ద్వారా ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. చారిత్రక ప్రాశస్తిగల దేవాలయ అభివృద్ధికి పట్టణ ప్రముఖులు ముందుకు రావాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్య క్రమంలో మాజీ కౌన్సిలర్ తేజావత్ రవినాయక్,గౌడ సొసైటి అధ్యక్షులు వల్లపుదాసు కృష్ణగౌడ్,కడియాల



రామకృష్ణ,బత్తిని శ్రీనివాస్‌గౌడ్,న్యాయవాదులు సుందర రాఘవరావు,ఆలయ కమిటి సభ్యులు,స్థానాచార్యులు తదితర భక్తులు పాల్గొన్నారు.

# త్వరలో అర్హులైన పేదలకు మోడల్ కాలనీలో ఇండ్ల పంపిణీ

**కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్‌రావు**

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని అర్హులైన పేదలందరికీ మంత్రి ఉత ్మకుమార్‌రెడ్డి మోడల్ కాలనీలో సింగిల్ బెడ్‌రూం ఇండ్లు త్వరలోనే అందించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్‌రావు అన్నారు. గురువారం పట్టణ పరిధిలోని ఫణిగిరి గట్టు వద్ద మోడల్ కాలనీ ఇండ్లను పరిశీలించి అనంతరం వేణుగోపాలసీతారామచంద్రస్వామి బ్రహ్మోత ్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫణిగిరి గుట్ట దేవాలయం అభివృద్ధికి మంత్రి ఉ త్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో అభివృద్ధి చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తేజావత్ రాజానాయక్,యడవెల్లి వీరబాబు,కొత్తూరుక్రాంతి కుమార్,చలిగంటి గణేష్,బొల్లెద్దు జైలు,లచ్చిమళ్ల



హరీష్,మంద నాగరాజు,సోము శ్రీనివాసరెడ్డి,యడవెల్లి గోపి,కందుకూరి రాము,కుక్కడపు మహేష్‌గౌడ్, కోడి ఉపేందర్,సిపిఐ నాయకులు గన్నా చంద్రశేఖర్,గుండు వెంకటేశ్వర్లు,కంబాల శ్రీనివాస్ తదితర నాయకులు ఉన్నారు.

# నేరేడుచర్ల మండలంలో 7ఎంపీటీసీలు 42 పోలింగ్ బూతులు

్రనేరేడుచర్ల ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలంలో 7 ఎంపీటీసీ స్థానాలకు 42 పోలింగ్ బూతులు ఏర్పాటు చేసినట్లు ఎండిఓ సోమ సుందర్ రెడ్డి తెలిపారు ఆయన గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పోలింగ్ కేంద్రాల ప్రచురణ కోసం నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో మాట్లాడుతూ మండలంలో 22411 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు, దాచారం 3014, మేడారం 3998, కల్లూరు 2082, పెంచికల్ దిన 2531, సోమవరం2768, చిల్లేపల్లి 2940, దిర్శించర్ల 5078 మంది ఓటర్లు ఉన్నారని వెల్లడించారు, పోలింగ్ బూతులపై ఏమైనా అభ్యంతరాలు సూచనలను ఈనెల 14 వరకు తెలపాలన్నారు, , ఈ సమావేశంలో ఇన్ చార్జి ఎంపీ ఓ వెంకటరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాల ధనుంజయ నాయుడు, సిపిఎం మండల కార్యదర్శి సిరికొండ శీను, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు వెంకటయ్య, టిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరు ్ద సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాండు నాయక్, మోదాల వెంకట సైదులు, నాగేశ్వరరావు, కొమ్మరాజు వెంకట్, సత్యానంద్, వెంకట్, మండల పరిషత్ సిబ్బంది కోటిపాల్గొన్నారు

# ఇసుక అక్రమ రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లు పట్టివేత

నేరేడుచర్ల ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్ల ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ గురువారం తెలిపారు. మండలంలోని దాచారం సమీపంలో గల మూసీ నది నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ విక్రయాలకు పాల్పడుతున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని, ట్రాక్టర్ డ్రైవర్, యజమాని లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.






# అనారోగ్య బాధితుడికి ముత్తూట్ ఫైనాన్స్ఆర్థికసాయం



హుజూర్‌నగర్ రూరల్,ఫిబ్రవరి13,ప్రభాతవార్త:

ఆనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ముత్తూట్ ఫైనాన్స్ తమ ఫౌండేషన్ సహకారంతో ఆర్థిక సహాయం చేసింది. హుజూర్‌నగర్ మండల పరిధిలోని వేపలసింగారం గ్రామానికి చెందిన ఉల్లెందుల రాజేష్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు.ఆర్దికసహాయం కోసం పట్టణం లోని ముత్తూట్‌ఫైనాన్స్ బ్రాంచ్ ద్వారా ఎంజార్జ్ ఫౌండేషన్ కు ధరఖాస్తు చేసుకున్నారు.ట్రస్ట్ నుంచి మంజూరైన రూ 30000 ల ఆర్థిక సహాయం చెక్ ను బ్రాంచ్ మేనేజర్ పి నరేష్ గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ వైద్యసహాయం కోసం ఎదురుచూస్తూన్న వ్యక్తులకు ముత్తుట్‌ఫైనాన్స్ వారి ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీచైర్మన్ కుందూరు శ్రీనివాసరెడ్డి, మౌలాలి,మాళోతు శంకర్,వడ్లానపు సత్యనారాయ్ రామిరెడ్డి,ఉల్లెందుల అంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ముసాయిదా జాబితాపై అభ్యంతరాలుంటే తెలియజేయాలి

హుజూర్‌నగర్ రూరల్,ఫిబ్రవరి13,ప్రభాతవార్త:



స్టేషన్ల ముసాయిదా జాబితాను పరిశీలించి మార్పులు చేర్పులు ఉంటే సూచనలు చేయాలని హుజూర్‌నగర్ ఇంచార్జి ఎంపీడీవో లావణ్య కోరారు.గురువారం పట్టణంలోని ఎంపీపీ కార్యాలయంలో గుర్తింపు పొందిన పార్టీల ఇన్చార్జి నాయకులతో సమావేశం నిర్వహించారు. మండలంలోని 7 ఎంపీటీసీలకు స్థానాలకు 37 పోలింగ్‌స్టేషను లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ముసాయిదా జాబితా పై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలన్నారు.ఏవైనా అభ్యంతరాలు వచ్చిన పక్షంలో వాటిని పరిష్కరించి పోలింగ్ కేంద్రాల తుది జాబితాను ప్రకటించటం జరుగుతుందన్నారు.కాగా సమావేశంలోపాల్గొన్న పార్టీ ప్రతినిధులు పోలింగ్ కేంద్రాల ను ఏకగ్రీవంగా ఆమోదించినట్లు చెప్పారు .ఈ సమావేశంలో పార్టీల ప్రతినిధులు చక్కర వీరారెడ్డి ,పోసనబోయిన హుస్సేన్ , అబ్దుల్‌నభీ , కందుల వెంకటేశం , అంబళ్ళ నరేష్ తదితరులు పాల్గొన్నారు .

# యాదాద్రి చల్లూరు సమ్మక్క సారలమ్మ వద్ద మొక్కులు చెల్లించుకున్న భక్తజనులు

రాజపేట ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

రాజాపేట మండలం యాదాద్రి చల్లూరు సమ్మక్క సారలమ్మవన దేవతలకు గురువారం మినీ జాతర సందర్భంగా రెండో రోజు సమ్మక్క దేవతకు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. పరిసర 12 గ్రామాలకు చెందిన భక్తులు యాదగిరిగుట్ట శ్రీ స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తజనులు అధిక సంఖ్యలో చల్లూరు జాతరకు వచ్చి అమ్మవార్ల దర్శనం చేసుకున్నారు. కొబ్బరికాయలు బంగారం సమర్పణ వడి బియ్యం సమర్పణ కోడిమొక్కులు చెల్లించుకున్నారు. అంతకు ముందు రోజు గ్రామంలోని శివాలయం, బొడ్రాయి, గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయం నుంచి డప్పు చప్పుళ్లతో జన సందోహం తో జలకడవాలతో శివసత్తుల పూనకాలతో ప్రదర్శనగా వెళ్లి సమ్మక్క సారలమ్మ వనదేవతలకు పూజలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని వనదేవతలకు ఒడిబియాలు గాజులు పసుపు కుంకుమ బెల్లం సమర్పించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామస్తులు వనదేవతలకు ఎదుర్కోలు నిర్వహించి పాడిపంటలు పుష్కలంగా పండి చల్లంగా దీవించు తల్లి అని వేడుకున్నారు అనంతరం అన్నదానం నిర్వహించారు. అదేవిధంగా చిన్న మేడారంలో సైతం పూజలు నిర్వహించారు. బొడ్రాయి వద్ద కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. గద్దెలను శుద్ధిచేసి పచ్చని తోరణాలు పూలమాలలతో



అలంకరించగా పూజారులు ఉచింతల భూపాల్, ఉచింతల ఉపేందర్ లు అమ్మవార్లకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతర నిర్వాహకులు వంచ వీరారెడ్డి స్నేహలత దంపతులు, భీమగాని బాలనరసయ్య, గణపురం శ్రీకాంత్, బింగి కరుణాకర్, మునిగడప కనకయ్య, బడే ఎల్లయ్య, గణపురం మార్కండేయులు, గునుగుల గోవర్ధన్, దిడిగ రమేష్, మాటూరి శ్రీనివాసులు, ఆర్కాల జనార్దన్ రెడ్డి, ఆర్కాల తిరుపతిరెడ్డి ఇతర నిర్వాహకులు భక్తులు చల్లూరు గ్రామ ప్రజలు ప్రముఖులు పాల్గొన్నారు. సమ్మక్క సారక్క గద్దల వద్ద విద్యుత్ దీపాలతో అలంకరించారు. మండలంలోని చిన్న మేడారం వద్ద కూడా మండమెలిగే పూజలు జరిగాయి.

## అర్హులకు మొండి చేయి చూపిన అధికారులు

రాజపేట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

రాజపేట మండలంలో బూరుగుపల్లి గ్రామాన్ని పైలెట్ గ్రామముగా ఎంపిక చేసి గత నెల 26వ తేదీన నాలుగు పథకాల లబ్ధిదారుల ఎంపిక చేశారు. రైతు భరోసా 387, ఆత్మీయ భరోసా 17, రేషన్ కార్డులు 67, ఇందిరమ్మ ఇల్లు 47 మందికి ఎంపిక చేసి నియామక పత్రాలు అందజేశారు. కాగా కొందరు రైతులు తమను ఎంపిక చేయలేదన్నారు. ఆత్మీయ భరోసా విషయంలో కూడా అదే జరిగింది. రేషన్ కార్డులు కూడా అర్హులైన కొందరికి మంజూరు కాలేదన్నారు. ఇందిరమ్మ ఇల్లు తమను ఎంపిక చేయలేదని కొందరు తెలుపగా నాలుగు పథకాలపై మంజూరి కాని వారు దరఖాస్తులు చేసుకున్నారు. అంతేకాకుండా నాలుగు పథకాల లబ్ధిదారుల ఎంపికలో అనర్హులు ఉన్నారని విమర్శలు రావడంతో నాలుగు పథకాలలో లబ్ధిదారులలో ప్రక్షాళన మొదలుపెట్టారు. లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలు అందజేసే సమయంలో కూడా ప్రజల నుండి విమర్శలు రావడంతో కొందరికి ధ్రువీకరణ పత్రాలు కూడా ఇవ్వలేదు. ఇప్పటివరకు కొత్త రేషన్ కార్డులకు బియ్యం పంపిణీ జరగలేదు. రైతు భరోసా కోసం పలువురు



రైతులు దరఖాస్తులు చేసుకున్నారు. ఆత్మీయ భరోసా విషయంలో కూడా అక్రమాలు చోటు చేసుకున్నాయని ప్రజలు తెలియజేశారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరి కోసం ధనవంతులు, బిల్డింగులు ఉన్నవారు గుడిసెల వద్ద ఫోటోలు దిగి దరఖాస్తు చేసుకొని పథకాన్ని మంజూరు చేసుకున్నారు. ఇలా నాలుగు పథకాలలో నిజమైన వారికి ప్రభుత్వ పథకాలు మంజూరి కాక అధికారుల నిర్లక్ష్యం వల్ల మొండి చేయి చూపినట్లయింది. బూరుగుపల్లి గ్రామంలో నాలుగు పథకాల విషయంలో పూర్తిస్థాయిలో ప్రత్యేక అధికారితో విచారణ జరిపితే అనేక పొరపాట్లు బయటపడతాయి. అర్హులకు పథకాలు దక్కుతాయి. లేకపోతే మండలంలో ఇతర గ్రామాలలో కూడా అనర్హులకు పథకాలు దక్కి అర్హులకు నష్టం జరుగుతుందని భయపడుతున్నారు

## పోలింగ్ స్టేషన్ల జాబితాపై అఖిలపక్ష నాయకులతో సమావేశం

తుర్కపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పి ఝాన్సీ లక్ష్మీబాయి అధ్యక్షతన మండల స్థాయి రాజకీయ పార్టీ ప్రతినిధులతో మండల ప్రాదేశిక నియోజకవర్గం సభ్యులు, జిల్లా ప్రాదేశిక నియోజకవర్గం సభ్యుల పోలింగ్ స్టేషన్లో జాబితా పై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని పార్టీల నాయకులతో చర్చించారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, బిజెపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి జక్కుల వెంకటేష్, మాజీ



మండల పార్టీ అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, సిపిఎం మండల పార్టీ కార్యదర్శి పోతరాజు జహంగీర్, కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు వల్లపు రమేష్, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు ,సూపరింటెండెంట్ జే వినోద్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ ,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు బీఆర్ఎస్ పోరాట ఫలితమే

ఆలేరు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం బిఆర్ఎస్ పోరాట ఫలితంగానే సాధ్యమైందని ఆలేరు మాజీ పట్టణ అధ్యక్షుడు మొరిగాడి వెంకటేష్ గౌడ్ అన్నారు గురువారం ఆలేరు పట్టణ కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ కులగనన సమగ్రంగా జరగలేదని బిఆర్ఎస్ పార్టీ ఆరోపించడంతో కాంగ్రెస్ ప్రభుత్వం రెండోసారి బీసీ కులగనన చేపట్టి 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కేటాయించడంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కీలకపాత్ర వహించారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష పార్టీగా కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి ఇచ్చిన హామీలను నెరవేర్చేంతవరకు పోరాటాలు చేస్తామని అన్నారు. తెలంగాణ ప్రజలు మార్పు జరిగితే రేవంత్ రెడ్డి కేసిఆర్ కు భిన్నంగా పాలన కొనసాగిస్తున్నారని ప్రజలు ఊహించినట్లు ఓట్లు వేసే ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచిందని ఆవేదన వ్యక్తం చేశారు .గత బి ఆర్ ఎస్ హయాంలో బీసీల కులవృత్తులకు ఆదుకోవాలని దృఢ సంకల్పంతో కేసిఆర్ చేనేత కళాకారుల కోసం, గొర్రెల కాపరుల కోసం, మత్స్యకారుల కోసం అద్భుతమైన సంక్షేమ పథకాలు అందించే వారి జీవితాల్లో వెలుగులు నింపారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా కేసిఆర్ వైపు చూస్తున్నారని అన్నారు .స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుండు సున్నా రావడం ఖాయమని అన్నారు .కేసిఆర్ సంక్షేమ పథకాలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆర్టిఏ మెంబర్ పంతం కృష్ణ ,మాజీ ఏఎంసీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, జింకల రామకృష్ణ ,బి ఆర్ ఎస్ యూత్ నాయకులు పూల శ్రవణ్, టింకు, మైనారిటీ నాయకులు ఎండి ఫయాజ్, గొర్ల కాపర సంఘం జిల్లా డైరెక్టర్ జల్లి నరసింహులు ,సోషల్ మీడియా కన్వీనర్ కటకం బాలరాజు, పాల్గొన్నారు






## ప్రాథమిక ఉపాధ్యాయుల ప్లకార్డులతో నిరసన ప్రదర్శన

రాజాపేట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్తా




మండలంలోని రఘునాథ్ పురం జడ్పీ పాఠశాలలో గురువారం నిర్వహించిన కాంప్లెక్స్ సమావేశంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ప్లకార్డుల ద్వారా తమ నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని,తరగతికి ఒక్క ఉపాధ్యాయుని చొప్పున నియమించాలని, పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, సిడబ్ల్యూఎస్ఎన్ టీచర్స్ కు పరికరాలు సమకూర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎల్. వంశీధర్, నమిల భరత్ కుమార్, ఝాన్సీ రాణి, సంధ్యారాణి,ధనలక్ష్మి, స్వరూప, వెంకటయ్య, నర్సిరెడ్డి, శ్రావణి, అమృత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంగ్ల భాష దినోత్సవం

తుర్కపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలో గల మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో గురువారం ఆంగ్ల భాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే రూపొందించబడ్డ బోధనా సామాగ్రిని ప్రదర్శించారు. అనంతరం మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ అంబటి శోభారాణి మాట్లాడుతూ ఆంగ్లభాష అంతర్జాతీయ భాషగా ప్రాచుర్యం పొందిందని అన్నారు. ఆంగ్ల భాషలో ప్రావీణ్యం పొందిన వారికి మంచి ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఆంగ్ల భాషలో పట్టు ఉంటే అనేక రంగాల్లో రాణించవచ్చునని, అందుకే ప్రపంచం అంతా వేగంగా ఆంగ్ల మాధ్యమం వైపు అడుగులు వేస్తుందన్నారు. డాక్టర్ సరోజినీ నాయుడు భారతదేశంలో ఆంగ్లభాష అభివృద్ధి చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంగీత ,నవనీత, సరిత ,మహేష్ ,సతీష్, నవీన్, చంద్రారెడ్డి, కార్తీక్, రోజా రమణి, సత్యసిద్ధర్ధిని, సునీత, వినోద రాణి మధు, అరవింద్ ,పి ఈ టి రమేష్ రెడ్డి ,,విద్యార్థిని విద్యార్థులు, పాల్గొన్నారు

# గుట్టకాడితండ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఎన్నిక

మద్దిరాల/ ఫిబ్రవరి 13: ప్రభాతవార్త:

మండల పరిధిలోని నూతన గ్రామ పంచాయతీ గుట్టకాడితండ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖను మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు ముక్కల అవిలమల్లు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా బానోత్ సైదులు ఉపాధ్యక్షులుగా నేనావత్ రాజు నాయక్ ప్రధాన కార్యదర్శి తేజావత్ గణేష్ కార్యదర్శి సపావత్ భాస్కర్ కోశాధికారి తేజావత్ సోమన్న గౌరవ సలహాదారులు బానోత్ రాజమల్లు



సోషల్ మీడియా సిద్దు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ మా ఎన్నికలకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటామని పార్టీని గ్రామాలలో అభివృద్ధి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ఏలేటి శ్యామ్ మల్సూర్ కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు




# కొబ్బరి చిప్పలు పోగు చేసుకొనుటకు టెండర్‌క బహిరంగ వేలం

మఠంపల్లి ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి నరసింహస్వామి ఆలయంలో కొబ్బరి చిప్పలు పోగు చేసుకొనుటకు ఈనెల 14వ తేదీ శుక్రవారం ఆలయ ప్రాంగణంలో టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణాధికారి సిరికొండ నవీన్ ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్ కుమార్ మట్టపల్లి రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేలం పాటలో పాల్గొనదలచిన వారు కార్యనిర్వాహణాధికారి మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వారి పేరు యూనియన్ బ్యాంక్ హుజూర్నగర్ నందు చెల్లుబాటు అయ్యే విధంగా లక్ష రూపాయలు డిడి తీసి వేలం పాటలో పాల్గొనాలని అన్నారు పాట దక్కించుకున్న వారు సంవత్సరం పాటు కొబ్బరి చిప్పలు పోగు చేసుకొనుటకు హక్కు పొందుతారని వారన్నారు

# సబ్ జూనియర్ జిల్లా కబడ్డీ పోటీలకు బాలబాలికల ఎంపిక

గరిడేపల్లి,ఫిబ్రవరి13, ప్రభాతవార్త

మండలంలోని రాయినిగూడెం గ్రామంలో సబ్ జూనియర్ జిల్లా కబడ్డీ బాల బాలికల పోటీలకు ఎంపిక నిర్వహిస్తున్నట్లు నిర్వహణ అధికారి సూర్యాపేట జిల్లా అడహక్ కమిటీ కన్వీనర్ కర్తయ్య,మండల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు నరేష్ గౌడ్ లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 16 న ఆదివారం ఉదయం 10 గంటలకు రాయినిగూడెం గ్రామంలోని పాఠశాల క్రీడా మైదానంలో సబ్ జూనియర్ బాల బాలికల కబడ్డీ జిల్లా సెలక్షన్ జరుగుతుందని ఇందులో పాల్గొనే క్రీడాకారులు 1.4.2009 తర్వాత జన్మించిన వారై ఉండి 16 సంవత్సరాల వయస్సు లోపు ఉండాలని 55 కిలోల లోపు బరువు గల వారై ఉండాలని వారు తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు బోనఫైడ్,ఎస్.ఎస్.సి మెమో ,ఆధార్ కార్డుతో హాజరు కావాలని వారు తెలిపారు.జిల్లా జట్టుకు సెలక్షన్ అయిన క్రీడాకారులు ఈ నెల 20 నుండి 23 వరకు వికారాబాద్ లో జరుగనున్న 34 వ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలో ఎంపికైన క్రీడాకారులు పాల్గొంటారని వారు తెలిపారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

చౌటుప్పల్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గిర్కాటి నిరంజన్‌గౌడ్‌లు ఆరోపించారు. జైకేసారం గ్రామ బిఆర్ఎస్ శాఖ సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో మోసపూరితమైన ప్రకటనలు చేసి రైతులను, ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏ ఒక్క హామీని సైతం అమలు చేయడం లేదన్నారు. ఈ సందర్భంగా గ్రామశాఖ కన్వీనర్‌గా సామిరెడ్డి జనార్ధన్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యరకమంలో బిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి, అల్లాపురం కేష్వ, కొర్పూరి లింగయ్య, దొడ్డి శ్రీశైలం, బోదాసు వెంకటయ్య, నీల శేఖర్, గంగదేవి రమేష్, లింగస్వామి, శంకర్, కట్ట రంగనాథ్, కొర్పూరి గణేష్, దొడ్డి గణేష్, సందీప్, ఐలేష్ తదితరులున్నారు.

# చిరు వ్యాపారుల సమస్యలపై కమిషనర్‌కు వినతి

చౌటుప్పల్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో జాతీయ రహదారికి ఇరువైపుల ఉన్న చిరు వ్యాపారులు గత ఏళ్ల తరబడి వ్యాపారాలను చేస్తూ జీవనం సాగిస్తున్నారని, జాతీయ రహదారి విస్తరణలో వారికి తగిన న్యాయం చేయాలని కోరుతూ ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డికి విన్నవించారు. సుమారు 300 కుటుంబాలు చిరు వ్యాపారాలు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి సీనియర్ నాయకులు బోయ రామచంద్రం, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహ, సామకూర రాజయ్య, ఎండి.ఆరిఫ్, గణేష్‌కుమార్, భారతమ్మ, సుగుణమ్మ, శంకరమ్మ, అండాలు, బాలమణి, రాములమ్మ తదితరులున్నార

# బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలి

చింతలపాలెం ( ప్రభాత వార్త) ఫిబ్రవరి 13:



బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలని సూర్యాపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి అన్నారు..గురువారం హుజూర్నగర్ లో జరుగుతున్న ఓ వివాహ వేడుకకు హాజరైన జగదీశ్వర్ రెడ్డిని చింతలపాలెం మండల నాయకులు కలిసి, సన్మానించారు..అనంతరం వారు మండలంలో పార్టీ పరిస్థితులను వివరించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. పార్టీ పటిష్ట పరుచుటకు, ఈ నెల 18 వ తేదీన మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులతో, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసుకుందామని తెలిపారని, పార్టీ కోసం పని చేస్తున్న ప్రతి ఒక్కరినీ కంటికి రెప్పలా కాపాడుకుందామని, ఆ బాధ్యత పార్టీ మీద, పార్టీ నాయకుల మీద ఉందని , ఎమ్మెల్యే మాట్లాడినట్లు మండల నాయకులు తెలిపారు. ఎమ్మెల్య ను కలిసిన వారిలో మండల అధ్యక్షుడు మధిర సత్యనారాయణ రెడ్డి, మోర్తాల వెంకటరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాసురావు, మైబల్లి , తదితరులు ఉన్నారు.

# రఘునాథపురంలో వ్యక్తి ఆత్మహత్య

రాజపేట, ఫిబ్రవరి 13ప్రభాతవార్త

రాజపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన బిట్ల పవన్(25) అనే వ్యక్తి గురువారం ఉదయం ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని తండ్రి బిట్ల రమేష్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ప్రకారం పోలీసులు వివరాలు తెలిపారు. బిట్ల రమేష్ పెద్ద కుమారుడు బిట్ల పవన్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో గదిలోని ఫ్యానుకు లుంగీ తో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. పవన్ కు ఫిట్స్ ఉన్న కారణంతో పాటు కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నందువల్ల ఆత్మహత్య చేసుకున్నాడని చెప్పారు. బిట్ల రమేష్ పద్మ దంపతులకు పవన్ పెద్ద కుమారుడు కాగా చిన్న కుమారుడు నిఖిల్ ఉన్నారు. బిట్ల రమేష్ చిరు హోటల్ వ్యాపారంతో జీవనం కొనసాగిస్తున్నాడు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి పంపి కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

# అక్రమ ఇసుకరామాలకు అడ్డుకట్ట.

తిరుమలగిరి ఫిబ్రవరి 13 ప్రభాతవార్త.



తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని అనంతరం దిక్కీరు వాగు వద్ద నుండి అక్రమంగా అక్రమ ఇసుక రవాణా జరగకుండా అరికట్టుటకు తగిన చర్యలు తీసుకొనుటకై అనంతరం గ్రామ సమీపంలోని బిక్కేరు వాగు నుండి అక్రమ ఇసుక రవాణా నిలుపుదల చేయుటకు గాను కందకము తీయించినారు. ఇకపై ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేయుటకు ప్రయత్నిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోబడునని మండల తహశీల్దార్ బి. హరి ప్రసాద్, ఇంచార్జ్ సబ్ ఇన్స్పెక్టర్ లీ. ఐలయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఏఎస్ఐ నికోలస్ , డిప్యూటీ తాసిల్దార్, జానీ మహమ్మద్ సర్వేయర్, జోసఫ్ ఆర్ ఐ ముగ్దుం బాబా ష మరియు రెవిన్యూ సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐదు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

మోతె... ఫిబ్రవరి 13 ప్రభాతవార్త..



.పాలేరు వాగు నుండి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై యాదవేందర్ రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.... రాఘవపురం గ్రామానికి చెందిన లింగయ్య, రంగాపురం తండ కు చెందిన గుగులోతు సురేష్, బుజ్జి ,పద్మ, పాచ్య నాయక్ తండ కు చెందిన హేమ కుమార్ లకు సంబంధించిన ఇసుక ట్రాక్టర్లను అనుమతి లేకుండా ఇసుక రవాణా చేయడంతో వాటిని పట్టుకోవడం జరిగిందని , ఐదు ఇసుక ట్రాక్టర్ల పై కేసు నమోదు చేసామని,గ్రామాల్లో ఎవరైనా అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఇసుకను రవాణా చేయకుండా అడ్డుకునేందుకు రంగాపురం తండా, నరసింహపురం, ఉర్లుగొండ ,తుమ్మ గూడెం, రాయి కుంట తండా గ్రామాల వద్ద వాగుకు వెళ్లే దారులను ట్రాక్టర్ వెళ్లకుండా జెసిబి ద్వారా ఘాట్ లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

# అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

మద్దిరాల/ ఫిబ్రవరి 13:ప్రభాతవార్త :

ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసినట్లయితే అట్టి వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్ ఐ వీరన్న తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని ముకుందాపురం గ్రామానికి చెందిన రాకేష్, మైపాల్ రెడ్డి అనే ఇద్దరు వ్యక్తులు సొంత ట్రాక్టర్లతో గ్రామశివారులోని పాలేరు వాగు నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా గురువారం ఉదయం సుమారు 6 గంటల టైంలో ట్రాక్టర్లను పట్టుకొని వారిపై కేసు నమోదు చేసినట్టు ఎస్ ఐ తెలిపారు. మండలంలో ఎవరైనా ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేసినట్లయితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడునని అన్నారు

# గద్దెకు చేరిన సమ్మక్క,,!!

**ఎట్టకేలకు గుడిలో ప్రత్యేక పూజలు,,**
**ఊరి గుడి నుంచి గద్దెపై రాత్రి 8,00 గంటలకు చేరెను,,**
**పూజారుల సంఘం అద్యక్షులు జగ్గారావు అద్వర్యంలో నిర్వహన,**
**దేవునిగుట్టలో కంకవనం ఊరిగుడికి పూజారులూ చేర్చె,**
**సాయంత్రం ఆకంకవణంకు ప్రత్యేక పూజలతో పయనం..**
**నేడు దేవతలకు మొక్కులు.**



**తాడ్వాయి ప్రభాతవార్త (13 ఫిబ్రవరి)** భక్తులు కోరినకోర్కెలు తీర్చె సమ్మక్క తల్లి ఆగమనం మహాజాతరకు అయితె చిలకల గుట్టనుంచి గద్దెపైకి తరలిచేది. కాని మినిమేడారం జాతరకు గుట్టనుంచి కాకుండాఊరిలోని సమ్మక్క గుడిలో కంకవణంకు పూజారులు పూజలతర్వాత ఆవనాన్ని గురువారం రాత్రి పూజారులు, పెద్దలు, డోలివాయిద్యాలతో తరలిగద్దపైకి చేరుకుంటారు. గద్దెపైన దేవతను ప్రతీష్టలో మొక్కులు సమర్పించుతారు. ఈరోజంతా ఉపవాస దీక్షల్లో ఉన్నారు. సమ్మక్కగుడిలో ప్రత్యేక పూజలు,,!! ఖి పూజారులు, గ్రామపెద్దలు కలిసి గుడిలో పూజలుచేసి జనప నారను అటుకు పైపెట్టి దూప,దీపనైవేద్యం చేశారు. అనంతరం పూజారులంతా సమావేశమై మాట్లాడుకున్నారు. ఆ తర్వాత పూజారులు రహస్యసమావేశం నిర్వహించారు. గద్దెలవెనుక గల గడిలో ఈసమావేశం జరుగుతుంది. గురువారం ఉదయమె గ్రామస్తులు, భక్తులు లేవకు ముందే గద్దెలవద్ద పూజలు చేసి ఇండ్లకు వెల్లారు. ఆడబిడ్డలు గుడిని ఎర్రమట్టితో అలంకరించారు. పసుపు, కుంకుమలతో అంగరంగ వైభవంగా చేశారు. దీంతో ప్రధాన ఘట్టం ప్రారంభం అయింది. అమ్మవారు గద్దెకు,,!! ఖి సమ్మక్కపూజారులు ఊరిలోని గుడిలో మొక్కులు రాత్రి గంటలకు సమర్పించారు డొలివాయిద్యాలతో పయనమై ఆడంబరంగా చౌరస్తాకు చేరుకున్నారు. దు ష్టక్తులు తగలకుండా ఉండెందుకు దేవతపై నుంచి దిష్టితీసి మూలరోడ్డుపై విడుస్తారు. ఆతర్వాత గద్దెకు చెర్చెను. ప్రదాన ఘట్టం పూర్తయింది. ఈకార్యక్రమంలో పూజారుల సంఘం అద్యక్షులు సిద్దబొయిన జెగ్గారావు, కొక్కెర కృష్ణ, వసంతరావు, మునెందర్, స్వామి, బోజారావు, జనార్దన్, దోబెనర్సింగరావు, సమ్మయ్య, అనిల్ కుమార్, అరుణ్ కుమార్ సమ్మారావు, సిద్దబోయిన వంశస్తులు ఆడబిడ్డలు తదితరులు. ఎదుర్కోలు బట్టలను సారలమ్మ పూజారులకు, పగిడిద్దరాజు పూజా రులకు, గోవింద రాజు పూజారులకు సమ్మక్కపూజారులు సమర్పించెను. ఇరుపక్షాల పూజా రులు దేవతాప్రసాదాలు తీసుకున్నారు. నేడు మొక్కులు,,,,!! ఖి సమ్మక్క సారలమ్మ పగిడిద్దరాజు,గోవిందరాజు బుధ,గురు వారాల్లో మేడారంలోని గద్దెలకు చేరుకున్నారు. నేడు శుక్రవారం జాతరకు వచ్చిన లక్షలాది మంది భక్కులు అమ్మవార్లను దర్శించుకుని మొక్కులను సమర్పించారు. గద్దెల ప్రాంగణంలో కిక్కిరిసిన భక్తజనం ఉన్నారు. పోలీసులు క్యూలైన్లలో భక్తులను పంపిస్తున్నారు. ముఖ్యమైన ప్రాంతాలలో పోలీసులు బందోబస్తును ట్రాఫిక్ అంతరాయం లెకుండా పటిష్టచర్యలు చేపట్టారు.

# కాటాపురం హైస్కూల్ ప్రగతికి బాటలు

**విద్యాలో మండల టాఫర్లుగా రాణించె,**
**క్రీడల్లో రాష్టస్థాయికి ఎదిగెను**
**మాజిసర్పంచు పులినర్సయ కృషి, అమెరికా రవి చేయుత.**



**తాడ్వాయి ప్రభాతవార్త (13జనవరి)** మారుమూల గ్రామంలో హైస్కూల్ ఉన్నప్పుటికి విద్యార్థులు ఎందులోను తీసిపోకుండా ముందలో రాణిసు న్నారు. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం కాటాపురం హైస్కూల్ అంటె ఉమ్మడి వరంగల్ జిల్లాలో తెలియని వారండరు. అంతసేరు కలిగిన ప్రభుత్వ హైస్కూల్ నడుస్తుంది. మట్టిలో మాణిఖ్యాలుగ విద్యార్థులు ఎదుగుతున్నారు. ప్రతిభగల విద్యార్థులు ఉన్నప్పుటికి చేయుత ఇచ్చేవాళ్లలేక పైకిఎదగ లేకపోతున్నారు. ఈవిషయాన్ని పెద్దపులి నర్సయ అమెరికా రవితొ చెప్పగా అతను స్పందించెను. హైస్కూల్ విద్యార్థులకు మొదటగా ల్యాబ్ ట్యాప్ లను ఉచితంగా పంపిణిచేసెను. ఆతర్వాత క్రీడాసామాగ్రిని, ఇచ్చెను. ఇప్పుడేమె విద్యాబోదన సామాగ్రిని ఉచితంగా పంపిని చేశారు. హెడ్మాస్టర్ నుర్వహన ఎంతో కృసిచేసి హైస్కూల్ ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. ఉపాధ్యాయులు కృషి మరువ లేనిదని,అంటున్నారు. చిన్నపులి రవి కూడ పుట్టిపెరిగి చదువుకున్న పాఠశాలకు ఎంతో అభివృద్దిచేయాలని అమెరికా రవి నిశ్చయించారు. ఈక్రమంలో కాటాఫురం హైస్కూల్ ను విద్యాభివృద్ధి, క్రీడల్లో ప్రగతిబాటలు వేయాలని ముందడుకు వేశారు. దీంతో హైస్కూల్ కుచేయుత అందించడం ప్రారంభించారు. ఈకారమంలో హైస్కూల్ ప్రగతి బాటలొకి వచ్చినట్లె అంటున్నారు. జిల్లాలోనె టాఫ్ గా ఎదిగి పేరుకీర్తులు రావాలని తల్లిదండ్లు కోరుతున్నారు. అమెరికా రవి పేరుకీర్తులు నిలబెట్టాలని ఆకాంక్షిద్దాం.

# పిడిఎస్ బియ్యం పట్టివేత

**అక్రమంగా లారీలో తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత**
**సుమారుగా 6,12,000 రూపాయల విలువ**
**పసర ఎస్ ఐ అచ్చు కమలాకర్**



**గోవిందరావుపేట ప్రభాత వార్త** అక్రమంగా లారీలో తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని గురువారం నాడు తన సిబ్బందితో కలిసి పట్టుకున్నట్లు పసర ఎస్సై అచ్చు కమలాకర్ తెలిపారు. గోవిందరావుపేట మండలం పసర గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న మెద్దుల గూడెం గ్రామం గుండ్ల వాగు సమీపంలో జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో గుండాల నుండి మెద్దులగూడెం వైపు, వస్తున్న 14 టైర్ల లారీని పోలీసుల సిబ్బందితో కలిసి గోధుమ రంగు బస్తాలతో నిండి ఉండగా అన్మాస్పదంగా కనిపించడంతో వెంటనే లారీ డ్రైవర్ ని అదుపులోకి తీసుకొని వివరాలు అడిగి తెలుసుకోగా పేరు ఆలూరు శ్రీనివాస్ సన్నాఫ్ లక్ష్మీనారాయణ ఆర్వో జగ్గయ్యపేట ఎన్టీఆర్ జిల్లా ఆంధ్ర ప్రదేశ్ అని వివరాలు తెలిపారని స్థానిక ఎస్ఐ తెలిపారు. అదేవిధంగా లారీలో 300 క్వింటాళ్ల 60 కేజీల పిడిఎస్ రైస్ అక్రమంగా తరలిస్తున్నామని సుమారుగా 6 లక్షల 12 వేల రూపాయలు విలువ చేస్తుందని డ్రైవర్ అన్నారని ఎస్సై అన్నారు. రేషన్ బియ్యం పట్టుకున్నామని ఆయన తెలిపారు. ( ఏపీ 24 టి సి 1619) లారీని పసర పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. లారీలో ఉన్న పీడీఎస్ బియ్యం ఎవరివి అని అడగగా అతని, పేరు నర్రా పెద్దలు, సన్నాఫ్ ముత్తయ్య, ఆర్ఓ, మంగళ గూడెం,ఖమ్మం జిల్లా అని డ్రైవర్ సమాచారం ఇచ్చారని ఎస్ఐ తెలిపారు. ఖమ్మం జిల్లా మహబూబాద్ జిల్లా ల చుట్టుపక్కల గ్రామాల నుంచి పిడిఎస్ బియ్యం తక్కువ ధరకు కొని మహారాష్ట్రలోని నాగపూర్ లో ఎక్కువ ధరకు అమ్ముతున్నామని నర్రా పెద్దలు విచారణలో తెలిపారని అన్నారు. వెంటనే వాటిని స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అచ్చు కమలాకర్ తెలిపారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత సైకిళ్ళు పంపిణీ

ప్రభాతవార్త ఏటూర్ నాగారం:




ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు సూచన మేరకు రోటరీ క్లబ్ హనుమకొండ వారి ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి లక్ష్మణ్ బాబు చేతుల మీదుగా విద్యార్థులు కట్ల భార్గవి ,ఎర్రల అలేఖ్య, కొమరె శెట్టి పూర్ణ సాయి, ఎండి సుహాన, రామదాసు నాగలక్ష్మి, లొట్టపెటల జ్ఞానలహరి ,పేద విద్యారు ్ధలకు గురువారం ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ స్కూలుకు వెళ్లాలంటే రెండు మూడు కిలోమీటర్ల దూరం ప్రయాణం చేయడానికి విద్యార్థులకు ఇబ్బందిగా ఉండడం గుర్తించి విద్యార్థులు సైకిళ్లపై స్కూలుకు వెళ్లి మంచిగా చదువుకోవాలానే దేశంతో వారికి ఉచితంగా సైకిల్ పంపిణీ చేయడం జరిగింది అన్నారు త్వరలోనే క్లబ్ ఆధ్వర్యంలో మరి కొంతమంది పేద విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేసే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారుఈ కార్యక్రమంలో పోరిక గోవింద నాయక్ కాకులమర్రి ప్రదీప్ రావు ,గడదాసు సునీల్ కుమార్ ,తాడూరి రఘు,కుమ్మరి చంద్రబాబు,జాడి బోజరావు,కావిరి చిన్నికృష్ణ, గండేపెల్లి నర్సయ్య, కన్నెబోయిన రాజు యాదవ్,చిప్ప నాగరాజు, దేపాక శ్రీరాముల

# రాజకీయ పార్టీలతో సమీక్షా సమావేశం

ప్రభాతవార్త ఏటూర్ నాగారం :



రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాను సారం స్థానిక ఎంపీడీవో కార్యా లయంలో మండల ప్రత్యేక అధికారి రమాపతి అధ్యక్షతన గురువారం మండలంలోని వివిధరాజకీయ పార్టీల నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా 2025 ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికల్లో భాగంగ ఏటూర్ నాగారం మండల పరిధిలో గల తొమ్మిది ఎంపీటీసీలవారిగా, ఎంపీటీసీ ల పరిధిలోనిగ్రామ పంచాయతీ ల వారిగా ముసాయిదా పోలింగ్ కేంద్రముల జాబితా ఏర్పాటు పై ఏదైనా అభ్యంతరముల ఉంటే తెలపాలని సమావేశంలో సూచించారు ఇట్టి సమావేశములో రాజకీయ పార్టీలు పోలింగ్ కేంద్రముల ఏర్పాటు గురించి ఏ లాంటి అభ్యంతరములు వ్యక్తం చేయలేదు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు చిటమట.రఘు (కాంగ్రెస్ మండల అధ్యక్షులు), .చక్రవర్తి (భారతీయ జనతా పార్టి, మండల అధ్యక్షులు), దావూద్ (సిపిఐ (యం), చంద్ర బాబు( బి.ఆర్.యస్) మరియు అన్ని రాజకీయ పార్టీల సభ్యులు ,మరియు .కుమార్, మండల పంచాయతీ అధికారి, మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి



ప్రభాతవార్త ఏటూర్ నాగారం

మహిళలు అన్ని రంగాల్లో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రేణుక అన్నారు స్థానిక డిగ్రీ కళాశాలలోసరోజినీ నాయుడు జయంతి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖిజాతీయ మహిళా దినోత్సవఖి కార్యక్రమమును కళాశాల మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. రేణుక మరియు అధ్యాపక బృందం సరోజినీ నాయుడు చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ సరోజినీ నాయుడు గొప్ప తనమును, మరియు మహిళల విద్యా సమీకృత అభివృద్ధికి ఆమె చేసిన కృషిని కొనియాడారు. ఆమె చేసిన కృషికి భారత జాతి ఆమె జన్మ దినమును జాతీయ మహిళా దినోత్సవం గా జరుపుకోవటం గర్వకారణం అన్నారు.మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, అప్పుడే వారు విజయాలు పొందగలరని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో మహిళా సాధికారత కన్వీనర్ కనీస్ ఫాతిమా, ఎన్ఎస్ఎస్ సంధానకర్త . వెంకటయ్య, డాక్టర్ జ్యోతి, జీవ వేణి, మున్ని, సుమలత, భావన, సంపత్, రమేష్, భాస్కర్, అభిలాష్, శేఖర్ తదితర అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పాండవుల బసవరాజ్ గౌడ్ బియ్యం సాయం

*రాజాపేట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*



రాజపేట మండలం కుర్రారం గ్రామంలో మృతురాలు వల్లూరి లక్ష్మి కుటుంబానికి గురువారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు 50 కిలోల బియ్యాన్ని సాయంగా అందజేశారు. పాండవుల బసవరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో అందించారు. ఈ కార్యక్రమంలో కత్తుల నర్సి రెడ్డి , బాలమల్లయ్య, వల్లూరి సంజీవులు , తదితర గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు కృతజ్ఞతలు చెప్పారు

## అధికారుల తీరుతో పరిష్కారం కాని ప్రజల సమస్యలు

*రాజాపేట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*



రాజపేట మండలంలోని వివిధ శాఖల అధికారులు సకాలంలో రాకపోవడం, ప్రజల సమస్యల పరిష్కారం చేయకపోవడం, నిర్లక్ష్యంగా వ్యవహరించడం తో మండల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ ప్రజాప్రతినిధుల ఫోరం అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్ ఆరోపించారు. ఇంకా కొందరు అధికారులు కూడా వారిలాగే విధుల పట్ల అలసత్వం వహిస్తూ ప్రభుత్వ లక్ష్యాలు నెరవేర్చకుండా, ప్రజలకు కష్టాలు తెచ్చి పెడుతున్నారని ఉప్పలయ్య గౌడ్ తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికారుల అలసత్వ తీరుపై, అక్రమాల చర్యలపై ప్రజలు ఓటుతో అధికార పార్టీకి బుద్ధి చెప్పనున్నారని అన్నారు. ప్రజాప్రతినిధులు లేకపోవడం, ప్రత్యేక అధికారుల పాలనతో, ప్రతి మూడు నెలలకోసారి జరిగే సర్వసభ్య సమావేశాలు లేకపోవడం లాంటి కారణాలవల్ల మండలంలోని అధికారులు ప్రజలకు అన్యాయం చేస్తూ తమ విధులు తాము నిర్వర్తించడం లేదని బొంగోని ఉత్పలయ్య గౌడ్ తెలిపారు

## అన్ని పార్టీల నాయకులతో ప్రత్యేక సమావేశం

*రాజాపేట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*



రాజపేట మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీడీవో కూతల నాగవేణి అధ్యక్షతన అన్ని పార్టీల నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎంపీటీసీ /జెడ్పిటిసి ఎన్నికల పోలింగ్ స్టేషన్ ల డ్రాఫ్ట్ పై రాజపేట మండల ఆల్ పొలిటికల్ పార్టీ ల నాయకులతో సమావేశం జరిగింది. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అన్ని పార్టీల రాజకీయ నాయకులకు ఎంపీడీవో సూచించారు. సలహాలు సూచనలను ఇచ్చారు. ఎంపీఓ ఆవుల కిషన్, జూనియర్ అసిస్టెంట్ విజయ్, వివిధ పార్టీల నాయకులు ఉన్నారు.

## అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసిన ఎమ్ పిడిఓ ) తిరుమల స్వామి.

*మాడుగులపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త.*

మండల పరిషత్ కార్యాలయం లో, గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీలకు ముందస్తు సమాచారం మేరకు, గురువారం నాడు అఖిల పక్షం సమావేశాన్ని ఏర్పాటు చేసిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి తిరుమల స్వామి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ని, ఎమ్ పి టీ సి, జెడ్ పి టీ సి స్థానాలకు మండల వ్యాప్తంగా యాభై ఆరు పోలింగ్ కేంద్రాలను, గుర్తించినట్లు, మండల వ్యాప్తంగా(30,618) ముప్పై వేల ఆరు వందల పద్దెనిమిది మంది ఓటర్లు ఉన్నట్లు, ఇట్టి జాబితా పై అభ్యంతరాలుంటే తెలియపరచవచ్చని, మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులకు తెలియపరిచినట్లు, (ఎమ్ పి డి ఓ ) తిరుమల స్వామి తెలిపారు, ఈ కార్యక్రమం లో బీ ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బాబయ్య, టీ డి పి అధ్యక్షులు రసూల్, బీజేపీ నాయకులు బొమ్మకంటి నర్సింహా, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

*.మాడుగులపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*



.మండలం లోని, ఇందుగుల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో, బుధవారం నాడు స్వపరి పాలనా దినోత్సవం ను ఘనంగా నిర్వహించడం జరిగిందని, పాఠశాల (ఎల్ ఎఫ్ ఎల్ ) ప్రధానోపాధ్యాయులు కే, బిక్షం తెలిపారు, స్వపరి పాలన దినోత్సవం లో, సహచర విద్యార్థుల కు పాఠాలు బోదించడం చాల సంతోషకరం అని, ఇందులో భాగంగా విద్యార్థులు కలెక్టర్ గా శివ, డి ఈ ఓ గా అఖిల్, ఎం ఈ ఓ గా త్రివేణి, ప్రధానోపాధ్యాయులు గా ప్రతీక్, ఉపాధ్యాయులుగా తమ నైపుణ్యాలను ప్రదర్శించడం జరిగిందని, ఈ స్వపరి పాలనా దినోత్సవం లో, ప్రధానోపాధ్యాయులు కే .బిక్షం, ఉపాధ్యాయులు ఆదిలాబేగం, పద్మ, విద్యాసాగర్ మొదలగు వారు పాల్గొని, ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు, షిల్డ్ లను, బహుమతులను అందించారు, విద్యార్థులందరు భవిష్యత్తు లో బాగా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని, ఆశీర్వదించడం జరిగిందని తెలిపారు.

## నర్సరీలలో పెరుగుతున్న మొక్కలను పరశీలించిన (డిఆర్డిఏ పిడి ) శేఖర్ రెడ్డి.

*మాడుగులపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త.*



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల ద్వారామండల లోని, చెరువుపల్లి, మాడుగులపల్లి గ్రామాలలో నిర్వహిస్తున్న, నర్సరీలను పరిశీలించిన జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వై శేఖర్ రెడ్డి .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా, చెరువుపల్లి గ్రామం లో పది వేల మొక్కలను, మాడుగులపల్లి గ్రామం లో పదిహేను వేల మొక్కలను పెంచాల్సి ఉందని అన్నారు, నర్సరీ లలో పెంచే మొక్కలను జూన్, జులై మాసలలో ప్రజలకు అందచేసేందుకు సిద్దమయ్యే విదంగా, పెంచాలని, ప్రజలకు ఉపయోగపడే మొక్కలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, పండ్ల మొక్కలు ఎక్కువ శాతం పెంచేందుకు కృషి చేయాలనీ , బెడ్ ల నందు చనిపోతున్న మొక్కలను బ్యాగులలో ఎప్పటికేప్పుడు సీడ్ పెట్టాలని, ప్రైమరీ బెడ్ లలో నారు పెంచుకొని ,వందకు కు వంద శాతం మొక్కలు పెంచేలా చర్యలు తీసుకోవాలని, స్టాక్ రిజిస్టర్ విధిగా మెయింటైన్ చేయాలని, పంచాయతీ కార్యదర్శిలను, ఫీల్డ్ అసిస్టెంట్ లను ఆదేశించడం జరిగింది. కార్యక్రమంలో (ఏపీ ఓ) నంద్యాల శ్రీనివాస్ రెడ్డి, ఈసీ బాలు నాయక్, టెక్నికల్ అసిస్టెంట్ శోభ, పంచాయతీ కార్యదర్శులు సతీష్ రెడ్డి, కాశిం, ఫీల్డ్ అసిస్టెంట్ లు సైదమ్మ, రాజేశ్వరి మొదలగువారున్నారు.

## ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు రాజిరెడ్డి

*రామన్నపేట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*



మండలంలోని గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త నోముల స్వామి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా సమాచారం తెలుసుకున్న ఆ పార్టీ జిల్లా నాయకులు సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు గంగుల వెంకట రాజిరెడ్డి గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అనంతరం తన వంతు సహాయంగా 10000 రూపాయల ను స్వామి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వపరంగా బాధిత కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని ఆయన భరోసానిచ్చారు. వెంట నాయకులు ఎండి అక్రమ్ చల్ల సత్య ప్రకాష్ నోముల మల్లేష్ నోముల ప్రవీణ్ నోముల విష్ణు సుర్వి సతీష్ నోముల వంశీ చిప్పలపల్లి స్వామి చిప్పలపల్లి రామచంద్రం నోముల లింగయ్య తదితరులు

## నాటినుండి నేటి వరకు ఎస్ఎఫ్ఐ సమరశీల పోరాటాలు.

*వేములపల్లి,ఫిబ్రవరి 13: ప్రభాతవార్త:*



పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి నాటినుండి నేటి వరకు ఎస్ఎఫ్ఐ సమరశీల పోరాటాలు. ఎస్ఎఫ్ఐ మండల మహాసభలో ముఖ్యఅతిథిగా హాజరైన డివిజన్ కార్యదర్శి సైదా నాయక్. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వేములపల్లి మండల మహాసభ గురువారం మండల కార్యదర్శి పుట్ట సంపత్ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా డివిజన్ కార్యదర్శి కుర్ర సైదా నాయక్ హాజరై స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ ఆవిర్భావం నుండి నేటి వరకు విద్యారంగ సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. హాస్టల్ సమస్యలు, మెస్ ఛార్జీలు, ఫీజు రీయింబర్స్మెంట్ తదితర విద్యారంగ సమస్యలపై ఎప్పటికప్పుడు పరిష్కరించేదుకు ప్రభుత్వం పైన అనేక పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. ఎటువంటి తేడా లేకుండా అందరికీ ఉచితంగా సమానమైన విద్య అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మోలిక వసతులు కల్పించాలన్నారు. ప్రతి మండల కేంద్రంలో మోడల్ స్కూల్ మరియు ఎస్సీ, ఎస్టీ బీసీ సంక్షేమ హాస్టల్ లకు సొంత భవనాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. పేద విద్యార్థులు అందరికీ ఉచితంగా నాణ్యమైన విద్య అందించే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. నాటి నుండి నేటి వరకు భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ అన్ని రంగాల విద్యార్థుల సమస్యల పైన అమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని రానున్న భవిష్యత్తులో ఎస్ఎఫ్ఐ లో విద్యార్థులు అధిక సంఖ్యలో సభ్యత్వం తీసుకుని విద్యారంగ సమస్యల పైన ఎస్ఎఫ్ఐ చేయబోయే పోరాటాలలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎస్ఎఫ్ఐ వేములపల్లి మండల నూతన అధ్యక్ష కార్యదర్శులుగా మాతంగి కార్తీక్, పుట్ట సంపత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో పాటు మరొక 13 మందితో మండల కమిటీని ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన పుట్ట సంపత్ మాట్లాడుతూ తిరిగి మళ్లీ నాకు మండల కార్యదర్శిగా అవకాశం కల్పించినందుకు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ రానున్న భవిష్యత్తులో వేములపల్లి మండలంలో విద్యారంగ సమస్యల పైన, విద్యార్థుల సమస్యల పైన హాస్టల్ సమస్యలపైన పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి మాజీ వైస్ ఎంపీపీ పాలూరి గోవర్ధన, డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు పతాని శ్రీను, డివైఎఫ్ఐ మండల నాయకులు వడ్డాగాని సైదులు తదితరులు పాల్గొన్నారు.

# డిండి లో కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మిక సందర్శన

*డిండి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*

వైద్య ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా 24 గంటల ఆసుపత్రి అయినా ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది లేకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు. గుండ్లపల్లి డిండి సాంఘిక సంక్షేమ బాలికల కళాశాలలో డ్రైనేజీ సమస్యను, సోలార్ లైట్ల సమస్యను పరిష్కరించేందుకు తక్షణమే ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రిన్సిపాల్ ను ఆదేశించారు గురువారం రాత్రి ఆమె నల్గొండ జిల్లా, గుండ్లపల్లి డిండి సాంఘిక సంక్షేమ బాలికల కళాశాల, పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాల పరిసరాలను, వంటగదిని ,స్టోర్ రూమ్ , తరగతి గదులను ఆమె తనిఖీ చేశారు ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న భోజనానికి సంబం ధించిన వంట సరుకులను తనిఖీ చేశారు. అనంతరం ఇంటర్మీడియట్ ,5 ,6 తరగతి గదులలోకి వెళ్లి విద్యార్థినిలతో ముఖాముఖి మాట్లాడి వారి విద్య పరిజ్ఞానాన్ని ప్రశ్నలు, జవాబుల ద్వారా పరీక్షించారు. విద్యార్థినిలు బాగా చదువుకోవాలని, సమయాన్ని వృధా చేయవద్దని, విద్యద్వారానే సమాజంలో మంచి స్థానాన్ని పొందవచ్చు అని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మంచి జవాబులు ఇచ్చిన విద్యార్థులకు చాక్లెట్లను పంపిణీ చేశారు. కళాశాల ప్రిన్సిపల్ శిరీష, ఉపాధ్యాయులు ఉన్నారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ గుండ్లపల్లి డిండి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు . జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ సందర్భంగా ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి తాళం వేసి ఉండడం, 20 నిమిషాల తర్వాత వాచ్ మెన్ వైద్య ఆరోగ్య కేంద్రానికి రాగా పి.హెచ్.సి లో ఎవరూ లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వాచ్ మెన్ ను సర్వీస్ నుండి తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్, ఇతర సిబ్బందికి మెమొలు జారీ చేయాలని చెప్పారు. కలెక్టర్ వెంట ఆర్డీవో రమణారెడ్డి, నాయబ్ తహసిల్దార్ రాగ్య నాయక్, ఆర్.ఐ నరసింహా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శిరీష, స్టాఫ్ నర్స్ నిక్కత్ తదితరులు పాల్గొన్నారు.







## యువత క్రీడల్లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎదగాలి

### మిర్యాలగూడ డి.ఎస్.పి కె రాజశేఖర్ రాజు

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*




యువత క్రీడల్లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎదగాలని మిర్యాలగూడ డి.ఎస్.పి కె రాజశేఖర్ రాజు అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక క్లియో స్పోర్ట్స్ అరేనా స్టేడియంలో గురువారం కబడ్డీ క్రీడల్లో గెలుపొందిన విజేత టీములకు మిర్యాలగూడ డిఎస్పి కె. రాజశేఖర్ రాజు బహుమతులు అందజేశారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాలకు మేరకు మిషన్ పరివర్తన్ యువతేజం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన డివిజన్ స్థాయి కబడ్డీ పోటీలలో ప్రథమ బహుమతిని మిర్యాలగూడ టీం గెలుపొందగా, రన్నర్ అప్ గా పెద్దవురా టీం రెండవ బహుమతిని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదే క్రీడా స్ఫూర్తితో జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి పోటీలలో గెలుపొంది మిర్యాలగూడకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిఐలు పి. నాగార్జున, కె.వీరబాబు,జనార్ధన్,ఎస్సైలు పి.లోకేష్, సైదిరెడ్డి, వెంకటేశ్వర్లు, హరీష్ రెడ్డి, గోపాల్ రావు, చల్లా శ్రీనివాస్ యాదవ్, రాంబాబు, శ్రీనివాస్,పిడి లు వెంకటేశ్వర్లు, వెంకటరత్నం,శ్రీనివాస్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పడకేసిన ప్రభుత్వ యునాని వైద్యశాల

*:మాడుగులపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*





.అతి ప్రాచిన వైద్యం గా పేరు పొందిన ఈ యునాని వైద్యశాల లో, డాక్టర్ లేక పోవడం తో, రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ప్రజలు వాపోతున్నారు ప్రభుత్వాలు, ప్రజలకు అందించాల్సిన, విద్య, వైద్యం విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం, అధికారులపై ఉందని,మండల కేంద్రంలో,ఉన్న ఆయుష్మాన్ భారత్ హెల్త్, వెల్ నెస్ సెంటర్, ప్రభుత్వ యునాని వైద్యశాల నందు, గత ఆరు నెలలుగా, డాక్టర్ లేక రోగులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు, కాళీగా కనబడుతున్న కుర్చీ దర్శనమిస్తుండడం చూడవచ్చు, గతం లో నల్గొండ నుంచి,ఇంచార్జి డాక్టర్, వారానికి, నెలలో కొన్ని రోజులు వచ్చేవారని తరువాత వారు బదిలీపై వెళ్లగా, గత కొన్ని నెలలుగా,డాక్టర్ లేకపోవడం, ఫార్మసిస్ట్ లేక హెల్త్ అసిస్టెంట్ తో,మాత్రమే అక్కడికి వచ్చి పోయే, రోగులకు, పాత ప్రిస్క్రిప్షన్ మీద, వచ్చిన వారికి మందులు అందచేస్తున్నట్లు, తెలిపారు పలుమార్లు డాక్టర్ ను నియమించాలని ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకుపోయినప్పటికి నేటికీ ఇక్కడ డాక్టర్ ను నియమించక పోవడం తో, గతంలో ఇక్కడ, యునాని వైద్యం చేయించుకున్న వారు, ఇప్పుడు నల్లగొండ వరకు వెళ్లాల్సి వస్తుందని, ఇకనైనా యునాని వైద్యున్ని నియమించి, ఈ భవనాన్ని కుడా వేరే బిల్డింగ్ లోకి మార్చాలని, మొత్తం పెచ్చులు ఊడి, గోడల మధ్యలో చెట్లు మొలవడం జరిగిందని,సరైన వసతులు కల్పించి మండల ప్రజలకు ఈ ప్రాచీన యునాని వైద్యం అందించాలని ప్రజలు కోరుతున్నారు.

## మాదిగల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

*మిర్యాలగూడ. ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:*



తెలంగాణలో ఎస్సీ ఉమ్మడి రిజర్వేషన్ల వల్ల అధిక జనాభా గల మాదిగలు నష్టపోయారని, దానిపై సుప్రీంకోర్టు తీర్పునను సరించి రాష్ట్రంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వర్గీకరణకు అనుకూలంగా బిల్లు పెట్టడం హర్షనీయమని లీళిశీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రామాంజి సైదులు అన్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణ కేంద్రంలోలీళిశీ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య ఆదేశాలతో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదరం రాజనర్సింహా చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు కందుల సైదులు, ఉపాధ్యక్షులు నూకపంగు కాశయ్య, జిల్లా నాయకులు బలుగూరి పాల్, మండల అధ్యక్షులు ఇంద్రపల్లి శ్రీనివాస్, వెంకటయ్య, కిష్టయ్య,శ్రీనివాస్, సైదులు, ఏడుకొండలు, మధు తదితరులున్నారు.

## కులగనన రీ సర్వే ని స్వాగతిస్తున్నార

*మిర్యాలగూడ. ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*



కులగనన రీ సర్వే ని స్వాగతిస్తున్నామని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. గురువారం మిర్యాలగూడ లో జరిగిన బీసీ యువజన సంఘం సమావేశంలో మాట్లాడుతూ కుల గణనలో బీసీల లెక్కలు తక్కువగా చూపించడాన్ని బీసీ లందరూ ముక్తకంఠంతో వ్యతిరేకించిన నేపథ్యంలో ప్రభుత్వం దిగివచ్చింది అన్నారు. బీసీల లెక్కలు తప్పుగా చూపించి బీసీలను మోసగించే కుట్రలను కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని ఆరోపించారు. గత ప్రభుత్వం కంటే తక్కువ లెక్కలు చూపించి బీసీ రిజర్వేషన్లకు గండి కొట్టే చర్యలను బీసీలందరూ ఐక్యంగా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఇప్పటికి అయిన తెలంగాణలో కులగనన రీ సర్వే చేసి బీసీ ల అసలు సంఖ్యను ప్రకటించాలని డిమాండ్ చేశారు. బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసి చట్టబద్ధత కల్పించాలని కోరారు. ఈనెల 16 నుండి 28 వరకు జరిగే రి సర్వే లో ప్రతి ఒక్కరు పాల్గొని కుటుంబ సభ్యులందరి వివరాలు నమోదు చేయించు కోవాలన్నారు. కార్యక్రమంలో మురళి యాదవ్, సిద్ధం రాజు, గంగాధర్, నరేష్,, హరి తదితరులు పాల్గొన్నారు

## సీఎం కి పోస్ట్ కార్డులతో వినతి

*మిర్యాలగూడ. ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*



విద్యాశాఖమంత్రి ని నియమించాలని కోరుతూ గురువారం టిఆర్ఎస్వి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో పోస్టు కార్డులు రాశారు. హర్షిత డిగ్రీ మహిళా కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి ఎండి షోయబ్ మాట్లాడారు. ఎన్నికల ముందు ఎన్నో అడగోలు హామీల ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, సంత్సరం గడుస్తున్నా హామీలు నెరవేర్చకుండా విద్య శాఖనుని నిర్వీర్యం చేసిందన్నారు. సీఎం వద్ద విద్యశాఖ ఉన్నప్పటికీ 50 మంది వరకు గురుకులాల విద్యార్థులు మరణించడం శోచనీయం అన్నారు. ఎన్నికలప్పుడు ప్రతి విద్యార్థికి స్కూటీ ఇస్తామని చెప్పి ఇంత వరకు ఆ ఊసే ఎత్తకపోవడం విద్యార్థులను మోసం చెయ్యడమేనన్నారు. తక్షణమే మంత్రిని నియమించి విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్వి మండల అధ్యక్షులు చిన్నాలాంజి యాదవ్ టిఆర్ఎస్ యువజన నాయకులు శ్రీకాంత్ ...సాయి శ్రీజ ,యశ్వంతి ,కళ్యాణి ,ఉమా ,అది లక్ష్మి ,అంజలి ,శ్రీవిద్య ,శ్రావణి ,దుర్గ ,ఇందు తదితరులు పాల్గొన్నారు

## నిందితుడి ఆచూకీ తెలిస్తే పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వండి

### మిర్యాలగూడ టూ టౌన్ సి ఐ పి.నాగార్జున

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 13. ప్రభాతవార్త*

గత కొన్ని సంవత్సరాలుగా మిర్యాలగూడ టూ టౌన్ లో క్రైమ్ నెంబర్ 69/2012, సెక్షన్ కింద 454, 380 ఐపిసి కేసులో నిందితుడైన రవికుమార్ (26) లారీ క్లీనర్ మిర్యాలగూడ పట్టణం లోని సీతారాంపురంలో ఉండేవాడని టూ టౌన్ పోలీస్ ఇన్స్పెక్టర్ పి.నాగార్జున తెలిపారు. ప్రస్తుతం అతని ఆచూకీ తెలియడం లేదన్నారు. అతనికి సంబంధించిన వారు గానీ, అతనికి సంబంధించిన ఆస్తులు గాని ఏమైనా ఉన్నట్లయితే, అతను ఎవరికైనా కనిపించినట్లయితే పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వాలన్నారు.